
ప్రజాశక్తి
బుధవారం 30 ఆగస్టు 2023 8 పేజీలు
గుంటూరు పల్నాడు





పెరిగిన విద్యుత్ వినియోగం

వర్షాభావంతో కరెంటుకష్టాలు ఆరంభం - పగటి సమయంలో పెరిగిన డిమాండ్



ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వర్షాభావం కష్టాలు ప్రారంభమయ్యాయి. వర్షాలు లేకపోవడం, వేడి తీవ్రత కొనసాగుతుండటం వల్ల విద్యుత్ వినియోగం పెరిగింది. దీంతో డిమాండ్‌కు తగ్గట్టుగా సరఫరా లేకపోవడం వల్ల అత్యవసర లోడ్ రిలీఫ్ పేరుతో అప్రకటిత కోతలు అమలు చేస్తున్నారు. అధికారికంగా ఎటువంటి కోతలూ లేకున్నా వినియోగం ఎక్కువ కాగానే గ్రామాల్లో పగటి సమయంలో ఫీడర్లుట్రిప్ అవుతుండటంతో ఆకస్మికంగా సరపురా ఆగిపోతోంది. మరోవైపు వేసవిలో ఉన్నంత వినియోగం ఉందని అధికారులు తెలిపారు. పగటి సమయంలో కూడా ఏసీలు, కూలర్ల వినియోగం కొనసాగుతోంది. సాధారణంగా జనవరి నుంచి జూన్ వరకు వినియోగం ఎక్కువగా ఉంటుందని, జులై నుంచి డిసెంబరు వరకు వినియోగం తక్కువగా ఉంటుందని అధికారులు చెబుతున్నారు. ఈ ఏడాది జులై,ఆగస్టు నెలల్లో కూడా వినియోగం ఎక్కువగా ఉంటోంది.

ఉమ్మడి జిల్లాలో వేసవిలో 20 వేల మిలియన్ యూనిట్ల వరకు వినియోగిస్తారు. జులై తరువాత 16 నుంచి 17 మిలియన్ యూనిట్లకు తగ్గుతుంది. కానీ ప్రస్తుతం 20 మిలియన్ యూనిట్లు వినియోగం జరుగుతోంది. ఈ ఏడాది వేసవిలో ఉష్ణోగ్రతలు, వేడిగాలుల తీవ్రత ఎక్కువగా ఉండటం వల్ల గరిష్టంగా మే, జూన్ నెలల్లో 21వేల మిలియన్ యూనిట్లు వరకు వినియోగించారు. ఏటా ఆగస్టులో భారీ వర్షాలు కురిస్తే గరిష్టంగా 15 మిలియన్ యూనిట్ల వినియోగం ఉంటుంది. ఈ ఏడాది వర్షాల్లేక ఎండల తీవ్రత కొనసాగడం వల్ల డిమాండ్ పెరిగింది.

వ్యవసాయ విద్యుత్ వినియోగమూ గణనీయంగా పెరుగుతోంది. దాదాపు లక్ష కనెక్షన్లకు రోజుకు 9 గంటల పగటిపూట సరఫరా జరుగుతోంది. దీంతో పగటి డిమాండ్ బాగా పెరగడం వల్ల విద్యుత్ పంపిణీ సంస్థలపై కూడా భారం పెరిగిందంటున్నారు. వ్యవసాయ విద్యుత్ వినియోగం ప్రతిఏటా ఆగస్టులో తక్కువగా ఉంటుందని ఈ ఏడాది వర్షాలు లేకపోవడం వల్ల బాగా పెరిగిందంటున్నారు. దాదాపు రెండు లక్షల ఎకరాల్లో వ్యవసాయ పంపు సెట్ల ద్వారా సాగు జరుగుతోంది. ఇందులో ఆక్వాకల్చర్ సాగు కూడా ఎక్కువగానే ఉంది. జిల్లా మొత్తం మీద 19.70 లక్షల విద్యుత్ కనెక్షన్లు ఉన్నాయి. ఇందులో 2 లక్షలు వాణిజ్య కనెక్షన్లు, 10 వేల వరకు పరిశ్రమలకు సంబంధించిన కనెక్షన్లు ఉన్నాయి. లక్ష వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లు కొనసాగుతున్నాయి. పెరిగిన విద్యుత్ వినియోగంతో పరిశ్రమలకు ఆంక్షలు అమలు చేస్తున్నారు. సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు కేవలం విద్యుత్ లైట్లకు మాత్రమే వినియోగించుకోవాలని, ఉత్పత్తి చేయరాదని మౌఖిక ఆదేశాలిచ్చారు. గతంలో కంటే విద్యుత్ సరఫరా మెరుగుపడినా వినియోగం గణనీయంగా పెరిగిందని అధికారులు తెలిపారు.



పట్టాలను ప్రదానం చేస్తున్న వర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్

శాస్త్ర, సాంకేతి రంగాలతోనే విజ్ఞానం

- ఆ దిశగా యువత, విద్యార్థులు ముందుకెళ్లాలి
- ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం స్నాతకోత్సవంలో ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్
- పాలగుమ్మి సాయినాథ్‌కు గౌరవ డాక్టరేట్ ప్రదానం

ప్రజాశక్తి - ఎఎన్‌యు

శాస్త్ర, సాంకేతిక రంగాలే విజ్ఞానానికి మూల స్తంభాలని, వీటిల్లో ఫలితాలే ప్రపంచ సవాళ్లను అధిగమించి పర్యావరణ సుస్థిరతను, నైతికతను, మానవతకు బలాన్ని చేకూరుస్తాయని రాష్ట్ర గవర్నర్, ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఛాన్సలర్ జస్టిస్ అబ్దుల్ నజీర్ అన్నారు. వర్సిటీ 39వ, 40వ స్నాతకోత్సవం మంగళవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన ఛాన్సలర్ మాట్లాడుతూ దేశ భవిష్యత్ యువతేనని, వినూత్న ఆలోచనలు, ఆవిష్కరణలతో ముందుకెళ్లాలని అన్నారు. 2035 నాటికి ఉన్నత విద్యలో 50 శాతం పెరుగుదల లక్ష్యంగా నూతన విద్యావిధానం కలిగి ఉందన్నారు. కృత్రిమ మేధ 2లో



సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ శివశంకర్

ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు

వ్యవసాయాధికారులకు కలెక్టర్ ఆదేశం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

వర్షాభావ పరిస్థితుల్లో పత్తి సాగు విస్తీర్ణం గతేడాదితో పోలిస్తే 70 వేల ఎకరాల వరకు తగ్గిన నేపథ్యంలో రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ప్రణాళికలు రూపొందించాలని వ్యవసాయ శాఖాధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఇందుకు కావాల్సిన విత్తనాలనూ అందుబాటులో ఉంచాలన్నారు. కలెక్టరేట్లోని స్పందన సమావేశ మందిరంలో జిల్లాస్థాయి వ్యవసాయ సలహా మండలి సమావేశం చైర్మన్ సాయి మర్కొండారెడ్డి అధ్యక్షతన మంగళవారం జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ వ్యవసాయ శాస్త్రవేత్తల సలహా ప్రకారం నల్లరేగడి భూముల్లో మినుము, పెసర, కంది పంటలను సెప్టెంబర్ 15 నుండి సాగు చేసుకోవాలని లేదా అక్టోబర్‌లో శనగ పంటను సాగుకు రైతులకు అవగాహన కల్పించాలని చెప్పారు. కొద్దిపాటి సాగునీరు సౌకర్యం ఉన్నచోట సెప్టెంబర్, అక్టోబర్‌లో మొక్కజొన్న, జొన్న, రాగి, సజ్జ లాంటి పంటలను సాగు చేసేలా అవగాహన కల్పించాలన్నారు. రైతులు తమ భూమిని ఖాళీగా ఉంచకుండా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలని ఆయా పంటలపై రైతులకు ఆదాయం వచ్చేలా రైతు భరోసా కేంద్రాల సిబ్బంది అవగాహన కల్పిస్తూ ఉండాలని ఆదేశించారు.



5లో

ధరల భారాలపై ప్రజలు తిరగబడాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ఉండవల్లిలో సిపిఎం ప్రచార భేరీ ప్రారంభం



2లో

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై సమరభేరి

పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్



వార్తలు లోపలి పేజీల్లో

నరసరావుపేటలో తెలుగు భాష ఎగ్జిబిషన్‌ను పరిశీలిస్తున్న పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

జనం భాష కోసం కృషి చేసిన గిడుగు

కుల, మత ప్రస్తావనలు తెస్తే కఠిన చర్యలు

బాలల హక్కుల కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

విద్యాసంస్థలు, హాస్టళ్లు, పునరావాస కేంద్రాల్లో కుల, మత ప్రస్తావనలు తెచ్చే ఉపాధ్యాయులు, సిబ్బందిపై కఠిన చర్యలు చేపట్టేలా రాష్ట్ర ప్రభుత్వానికి, జిల్లా ఉన్నతాధికారులకు సిఫారసులు చేయనున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యురాలు బి.పద్మావతి తెలిపారు. ఈ మేరకు సోమవారం కలెక్టరేట్ కార్యాలయం ద్వారా ప్రకటన విడుదల చేశారు. ఇటీవల వైఎస్సార్ కడప జిల్లా బుకాయపల్లిలో జరిగిన అన్యమత ప్రచారంతో పాటు మరిన్ని జిల్లాల స్కూళ్ల ఉపాధ్యాయులు, సిబ్బందిపై ఆధారాలతో కూడిన ఫిర్యాదులు కోకొల్లలుగా రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్‌కు వచ్చాని తెలిపారు. విద్యార్థులకు 2లో

నేడు దర్శనపు హుస్సేన్ వర్ధంతి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి ముగ్గురోడ్డు ప్రాంత సిపిఎం నాయకులు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దర్శనపు హుస్సేన్ వర్ధంతి సభ ముగ్గురోడ్డులోని సిపిఎం కార్యాలయం వద్ద బుధవారం ఉదయం నిర్వహిస్తున్నట్లు సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, స్థానిక కార్యదర్శి డి.విజయబాబు ఓ ప్రకటనలో తెలిపారు. స్థానిక సమస్యల పరిష్కారంతో పాటు వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలపై హుస్సేన్ కృషి చేశారని ఈ సందర్భంగా తెలిపారు.



పనితీరు మార్చుకోకుంటే చర్యలు

ప్రజాశక్తి - ఈపూరు

వైద్యులు పనితీరు మార్చుకోకుంటే చర్యలు ఉంటాయని జిల్లా వైద్య విధాన పరిషత్ వైద్యాధికారి బి.వి రంగారావు హెచ్చరించారు. మండల కేంద్రమైన ఈపూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అధునాతన రక్త పరీక్షల యంత్రం వినియోగంలో పెట్టకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వైద్య పరీక్షల కోసం ఆసుపత్రికి వచ్చే రోగులకు ల్యాబ్ పరీక్ష ఫలితాల వెంటనే తెలియజేయకపోతే ఆరోగ్య సమస్యలు ఎలా తెలుస్తాయని ప్రశ్నించారు. ఎక్స్‌రే యంత్రం మరమ్మతులకు గురైతే ఎందుకు బాగు చేయించలేదన్నారు. ఇదే తీరు కొనసాగితే సహించబోమని చెప్పారు. నెలకు పది కాన్పులు జరగాల్సి ఉండగా ఈ నెలలో రెండు మాత్రమే చేశారని అసహనం వ్యక్తం చేశారు.



రేపు సంచార జాతుల విముక్తి దినోత్సవం

ప్రజాశక్తి-పిడుగురాళ్ల

పట్టణంలోని వల్లెల గార్డెన్స్‌లో గురువారం ఉదయం 10 గంటలకు సంచార జాతుల విముక్తి దినోత్సవాన్ని నిర్వహిస్తామని టిడిపి బిసి విభాగం నాయకులు ప్రకటించారు. ఈ మేరకు స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర బీసీ సాధికార సమితి అధ్యక్షులు కొల్లు రవీంద్ర, మాజీ ఎమ్మెల్యే యరపతినేని శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నిర్వహించే బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరారు. సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి టి.వీరస్వామి, ఎంబీసీ సాధికార సమితి కన్వీనర్ పి.రమేష్, పట్టణ బీసీ సెల్ అధ్యక్షులు వి.రామకష్ణ, టిడిపి పట్టణ ప్రధాన కార్యదర్శి కె.గంగారాజు పాల్గొన్నారు.

కుల, మత ప్రస్తావనలు తెస్తే కఠిన చర్యలు

(మొదటి పేజీ తరువాయి)

విద్యతో పాటు నీతి, న్యాయం, నైతిక విలువలు, సేవా తత్పరతను పెంపొందించేలా ఉపాధ్యాయులు, సిబ్బంది వ్యవహరించాలని, మత సంబంధిత, అంశాలకు ప్రాధాన్యమిచ్చి ఆచారాలు, సంస్కృతి, సంప్రదాయాలకు ఇబ్బంది కలిగించేలా ప్రవర్తిస్తే ఉపేక్షించబోమని స్పష్టం చేశారు. ఏ మత ప్రచారాలైనా రాజ్యాంగానికి, విద్యా వ్యవస్థ నిబంధనలకు విరుద్ధమని తెలిపారు. మేరకు అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలకు ఆదేశాలు జారీ చేస్తున్నట్లు పద్మావతి ప్రకటనలో పేర్కొన్నారు. అన్యమత ప్రచారం చేస్తున్నట్టు విద్యార్థులు వారి తల్లిదండ్రుల దష్టికొస్తే apscpcr2018@gmail.comకు ఫిర్యాదు చేయాలని సూచించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై సమరభేరి

పోస్టర్ ఆవిష్కరణలో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్

ప్రజాశక్తి-సత్తెనపల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై గురువారం నుండి 4వ తేదీ వరకూ సిపిఎం చేపట్టే సమరభేరిలో ప్రజానీకమంతా పాల్గొని జయప్రదం చేయాలని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం స్థానిక పుతుంబాక భవన్ ఆవరణలో సమరభేరి కరపత్రాన్ని ఆవిష్కరించి మాట్లాడారు. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని, మోడీ అధికారంలోకి వచ్చినప్పుడు రూ.400 ఉన్న గ్యాస్ సిలిండర్ నేడు రూ.1200 అయ్యిందని అన్నారు. ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తానని హామీ ఇచ్చి రెండు లక్షల ఉద్యోగాలైనా ఇవ్వలేదని అన్నారు. రాష్ట్రంలోని జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వం తన అధికారంలోకి రాగానే నిత్యవసర వస్తువుల ధరలను తగ్గిస్తానని, విద్యుత్ చార్జీలు పెంచబోనని చెప్పి ఇప్పుడు విద్యుత్ చార్జీలను విపరీతంగా పెంచేశారని విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా సిపిఎం చేసే ఆందోళనల్లో ప్రజలంతా పాల్గొనాలని పిలుపునిచ్చారు. సంతకాల సేకరణ, సచివాలయాల వద్ద విజ్ఞాపన పత్రాల సమర్పణ, మండల కార్యాలయాల ధర్నాలు చేస్తామని చెప్పారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.శివదుర్గారావు, ఎ.ప్రసాద్‌రావు, పి.సూర్యప్రకాష్‌రావు, ఎ.వెంకట్ నారాయణ, జి.బాలకృష్ణ, ఎస్.వెంకటేశ్వరరావు, కె.సాయి, డి.అమూల్య, జె.రాజకుమార్, గణేష్ పాల్గొన్నారు.

భూములను మింగేస్తున్న ఎమ్మెల్యే : టిడిపి



మాట్లాడుతున్న జీవీ ఆంజనేయులు

ప్రజాశక్తి - వినుకొండ

ప్రభుత్వ భూములను అప్పనంగా మింగేస్తున్న తిమింగలం వినుకొండ ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు విమర్శించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ బ్రాహ్మణపల్లి రెవిన్యూ జాలలపాలెం వద్ద 175 ఎకరాల అడవి, కుంట, చెరువు, ప్రభుత్వ అసైన్డ్ భూములను ఆక్రమించారని, ముల్పూరి ఆగ్రోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ వద్దనుండి మొత్తముగా భూములు కొనడం వాస్తవం కాదా? అని ప్రశ్నించారు.బుల్బురి ఆగ్రో టెక్నాకు ఎమ్మెల్యే బినామీ అని విమర్శించారు. ఆర్ఎస్ఆర్ దాఖల ప్రభుత్వ భూములు ఉన్నట్లుగా 175 ఎకరాల ప్రభుత్వ భూమి సమగ్ర వివరాలను లోకాయుక్తకు వినుకొండ తహశీల్దార్ సమర్పించారని అన్నారు. దీనిపై హైకోర్టుకు వెళ్లిన వ్యక్తిని ఎమ్మెల్యే బెదిరిస్తున్నాడని, అతనికి ఏం జరిగినా ఎమ్మెల్యేదే బాధ్యతని అన్నారు. వేల ట్రక్కుల గ్రావెల్ మట్టిని ఆవుల ఫారానికి అక్రమంగా తోలుకొని రౌడీయిజం చేస్తున్నారని ఆరోపించారు. బ్రాహ్మణపల్లి వద్ద చౌకగా భూములను కొనుక్కున్న ఎమ్మెల్యే అనధికారికంగా ప్రజాధనంతో బైపాస్ రోడ్డు పేరుతో రోడ్డు వేసుకోవడం, వినుకొండ కొండ చుట్టూ భూములు కొనుక్కొని మునిసిపల్ నిధులతో చుట్టూ గిరి ప్రదర్శన రోడ్డు ఇలా తానుకున్న భూములకు విలువ పెంచుకునేందుకు ప్రజాధనంతో రోడ్లు వేయించుకుంటున్నాడని దుయ్యబట్టారు. మార్కాపురం రోడ్డు నేషనల్ హైవే పక్కనే ఎమ్మెల్యే కొనుగోలు చేసిన 100 ఎకరాల్లో 62 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందన్నారు. ప్రభుత్వ భూములతో పాటు ఏబీఎమ్ ఆస్తులను కూడా మింగేసిన ఘనుడు బ్రహ్మనాయుడు అని, ఆయనపై ప్రభుత్వం వెంటనే కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఉప్పలపాడు, తెల్లపాడు ఎక్కడ తాము కొనుగోలు చేసినా ఆ భూములు పక్కాగా పట్టా భూములని, అధికారులను ఒత్తిడి చేసి అక్రమంగా వ్యవహరిస్తే చట్టబద్ధంగా వెళ్తామని అన్నారు.



విమర్శలకు ఎమ్మెల్యే ఖండన

ఇదిలా ఉండగా జీవీ ఆంజనేయులు ఆరోపణలను ఎమ్మెల్యే ఖండించారు. ఈ మేరకు స్థానిక వైసిపి కార్యాలయంలో విలేకర్లతో మాట్లాడారు. తన వద్ద సెంటు భూమి కూడా ప్రభుత్వ భూమి లేదని, ఉందని నిరూపిస్తే యావదాస్తి ఇచ్చేస్తానని సవాల్ విసిరారు. టిడిపి హయాంలో ఆ పార్టీ నాయకులు ప్రభుత్వ భూములను ఆక్రమించుకున్నారని, వాటిపై విచారణ జరిగిందని చెప్పారు. ప్రస్తుతం రెవెన్యూ అధికారులు ఒప్పుకొండ ప్రభుత్వ భూముల ఆక్రమణలపై విచారణ చేస్తున్నారని, జీవి గెస్ట్ హౌస్ ఎన్ఎస్పీ పంట కాల్వపై నిర్మించారని, వాటిని తొలగించాలని డిమాండ్ చేశారు.

వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలి

ప్రజాశక్తి - పెదకూరపాడు : జనమంతా ఐక్యంపై వైసిపి ప్రభుత్వాన్ని సాగనంపాలని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. మండలంలోని తాళ్లూరు పెదకూరపాడు గ్రామాల్లో మంగళవారం పలు కార్యక్రమాల్లో పాల్గొన్న ఆయన స్థానికులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి మండల అధ్యక్షులు రమేష్, నాయకులు సాగర్ ఉన్నారు.

సిఎం చిత్రపటానికి పాలాభిషేకం

ప్రజాశక్తి - అమరావతి : యానాదయ్యను టిటిడి పాలకబోర్డు సభ్యులుగా ఎంపిక చేయడంపై నాయీబ్రాహ్మణ సేవాసంఘం హర్షం వ్యక్తం చేసింది. ఈ మేరకు అమరావతిలోని శాంతి దామ గెస్ట్‌హౌస్ నందు సిఎం చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. సంఘం మండల అధ్యక్షులు యు.నిబద్ధి, ఉమ్మడి జిల్లా ఉపాధ్యక్షులు బి.రాజకుమార్ మాట్లాడారు. బి.శ్రీనివాసరావు, సిహెచ్ శ్రీనివాసు, టి.శివప్రసాద్, హనుమంతు, వరప్రసాద్ పాల్గొన్నారు.

శాస్త్ర, సాంకేతి రంగాలతోనే విజ్ఞానం

(మొదటి పేజీ తరువాయి)



ఛాన్సలర్‌కు స్వాగతం పలుకుతున్న వైస్ ఛాన్సలర్

ఆధునిక ప్రపంచానికి వరమని చెప్పారు. జ్ఞాన సముపార్జనను వ్యక్తిగత సాధనగా భావించరాదని, మానవాళిని వృద్ధిలోకి తెచ్చే మార్గమని అన్నారు. ఆత్మనిర్భరభారత్, స్టార్టప్ ఇండియా అనేవి యువతకు కాంతి కిరణాలని, ప్రపంచంలోనే అత్యధిక స్టార్టప్ కేంద్రాలతో ఇండియా విలసిల్లుతోందని చెప్పారు. ఆరోగ్యం, పర్యావరనాన్ని మెరుగుపర్చేలా విద్యార్థులు తయారవ్వాలని, కమ్యూనిటీల సాధికారత, పరిశ్రమలను మెరుగుపరచడానికి పని చేయాలని సూచించారు. మనిషి గౌరవాన్ని, గోప్యతను కాపాడేందుకు కృషి చేయాలని చెప్పారు.

గౌరవ డాక్టరేట్ గ్రహీత, రామన్ మెగసెసె అవార్డు గ్రహీత పాలగుమ్మి సాయినాథ్ మాట్లాడుతూ వ్యవసాయ సంక్షోభం తలెత్తినప్పుడు ఆ సంక్షోభం నుండి గట్టెక్కడానికి దేశంలోనే తొలిసారిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చర్యలు చేపట్టిందని చెప్పారు. దేశంలోనే తొలిసారిగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అప్పటి వైఎస్ఆర్ ప్రభుత్వం చొరవ తీసుకొని జయతీ ఘోష్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి, వ్యవసాయ సంక్షోభాన్ని గట్టెక్కడానికి దేశంలోనే రోల్ మోడల్‌గా నిలిచిందన్నారు. ఆంధ్రప్రదేశ్ గొప్ప భాష వారసత్వ చరిత్ర కలిగిందన్నారు. తాను గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువగా అధ్యయనం చేయడం వలన జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు వచ్చిందని, జర్నలిజం మొత్తం వ్యవసాయ రంగం గ్రామీణ పరిస్థితుల గురించి అధ్యయనం చేయడం జరుగుతూ వచ్చింది చెప్పారు.

తొలుత వర్సిటీకి చాన్సలర్ హోదాలో గవర్నర్ ఉదయం 11 గంటలకు చేరుకున్నారు. ఆయనకు వీసీ పి.రాజశేఖర్ తదితరులు స్వాగతం పలికారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో వర్సిటీ ప్రగతిని వీసీ వివరించారు. అనంతరం పాలగుమ్మి సాయినాథ్‌కు గౌరవ డాక్టరేట్‌ను ప్రదానం చేశారు. అనంతరం 30 మందికి పైగా విద్యార్థులు ఛాన్సలర్ నుండి పిహెచ్‌డిలు, బంగారు పతకాలు, బహుమతులు అందుకున్నారు. కార్యక్రమంలో రెక్టార్ వరప్రసాద్‌మూర్తి, రిజిస్ట్రార్ బి.కరుణ, వివిధ విభాగాల అధిపతులు, ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్, అకడమిక్ సెనేట్ సభ్యులు, ప్రొఫెసర్లు పాల్గొన్నారు.

రూ.80 లక్షలతో పిల్లలవార్డులో వసతులు

సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి పీడియాట్రిక్ విభాగం నవ జాత శిశు చికిత్స, సంరక్షణ కేంద్రాలను రూ. 80 లక్షల తో అభివద్ధి చేస్తున్నట్లు సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. మంగళవారం రెండు విభాగల్లో జరుగుతున్న పనులను ఆయన పరిశీలించారు. నవ జాత శిశు చికిత్స కేంద్రంలో ప్రస్తుతం 20 పడకలు ఉన్నాయని మరో 20 పడకలను సిద్ధం చేస్తున్నామని ఆయన చెప్పారు. అదే విధంగా నవ జాత శిశు సంరక్షణ కేంద్రం లో కూడా 20 పడకలు ఉన్నాయని మరో 20 పడకలను విస్తరిస్తున్నామని ఆయన వివరించారు. దీనికోసం మొత్తం 80 లక్షలు ఖర్చు పెడుతున్నట్లు ఆయన చెప్పారు. మరో పది రోజుల్లో వీటి నిర్మాణం పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ విభాగాలు అందుబాటులో వస్తే నలుగురు వైద్యులు, 16 మంది స్టాఫ్ నర్సులు పని చేస్తారని ఆయన వివరించారు. పిడియాట్రిక్ విభాగం లో రెగ్యులర్‌గా ముగ్గురు వైద్యులు రావడం లేదని ఆరోపణలు వస్తున్నాయి. ప్రతిరోజు విధులకు హాజరై శిశువులకు మంచి ఆరోగ్యాన్ని అందించాలని ఆయన కోరారు. కొంతమంది బయోమెట్రిక్, ఎఫ్ ఆర్ ఎస్ కుడా సరిగా వేయడం లేదన్న విమర్శలు రాకుండా చూడాలని సివిల్ సర్జన్ ఆర్ యం ఒ కు ఆదేశించారు. ప్రతిరోజు పగలు ఇద్దరు, మధ్యాహ్నం ఒకరు, రాత్రి సమయం లో ఒకరు ఉండేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన సూచించారు. ఆసుపత్రి వెంట సివిల్ సర్జన్ ఆర్ యం ఒ డాక్టర్ సతీష్ కుమార్, పిడియాట్రిక్ వైద్యులు రమేష్, మోహన్ చంద్ర నర్సింగ్ సూపరింటెండెంట్ ఆశా సజని ఉన్నారు.

సిఐతో పాటు ఐదుగురు ఎస్సైలపై ప్రైవేటు కేసు

తెనాలి కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన టిడిపి నాయకులు బాలకోటిరెడ్డి

ప్రజాశక్తి-తెనాలి

కుటంబ వివాదంలో తలదూర్చి, ఉద్దేశపూరకంగా కొట్టి, వేధించిన ఘటనలో ఆరుగురు పోలీసు అధికారులపై తెనాలి కోర్టులో ప్రైవేటు కేసు దాఖలు అయింది. బాపట్ల జిల్లా చుండూరు సిఐతో పాటు మరో ఐదుగురు ఎస్ఐలపై టిడిపి నాయకుడు బాపట్ల జిల్లా తెలుగు యువత కార్యనిర్వాహక కార్యదర్శి బాలకోటిరెడ్డి తెనాలి రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో మంగళవారం పిటిషన్ దాఖలు చేశారు. చుండూరు సిఐ రాజమోహన్, ఎస్ఐ నవీన్‌కుమార్, అమృతలూరు ఎస్ఐ సురేష్, కొల్లూరు ఎస్ఐ రాజ్యలక్ష్మి, భట్టిప్రోలు ఎస్ఐ చంద్రశేఖర్, నగర్ ఎస్ఐ రామకృష్ణపై కేసు నమోదుకు బాలకోటిరెడ్డి పిటీషన్ దాఖలు చేశారు. కుటుంబ పరంగా కొన్ని గొడవల ఈనేపథ్యంలో బాలకోటిరెడ్డిపై పోలీసులు పలు కేసులునమోదు చేశారు. రౌడీషీట్ కూడా ఓపెన్ చేశారు. దానిపై బాలకోటిరెడ్డి హైకోర్టులో సవాలు చేయటంతో కోర్టు 2020 ఆగస్టులో అతనిపై రౌడీషీట్ కొట్టి వేసింది. గతనెల రెండున మంగళగిరిలో ఉన్న బాలకోటిరెడ్డిని అడ్డగించిన అమృతలూరు ఎస్ఐ, అతనిని బలవంతంగా జీపులో ఎక్కించారు. అక్కడి నుంచి భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అదే రోజు రాత్రి చుండూరు ఎస్ఐ అక్కడికి చేరుకుని, తిరిగి అక్కడి నుంచి వివిద మార్గాల్లో కొల్లూరు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. చుండూరు సిఐ రాజమోహన్ అక్కడికి చేరుకుని ఓ గదిలో బాలకోటిరెడ్డిని నిర్బందించి, మానసికంగా, శారీరకంగా వేదించారు. తిరిగి మరుసటి రోజు ఉదయం కొల్లూరు నుంచి నగరం పోలీస్ స్టేషన్‌కు తరలించి, అక్కడ కూడా బాలకోటిరెడ్డిని చుండూరు సిఐ హింసించారు. రెండు రోజులుగా బాలకోటిరెడ్డి ఆచూకి తెలియకపోవటంతో, ఆయన తండ్రి హైకోర్టులో హెబియస్ కార్పస్ పిటిషన్ దాఖలు చేశారు. హైకోర్టు జోక్యంతో స్పందించిన పోలీసులు అతనిపై కేసు నమోదైందని కోర్టుకు తెలిపి, అతనిని తెనాలి రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు. మేజిస్ట్రేట్ ముందు బాలకోటిరెడ్డి విషయం మొత్తం వివరించారు. ఈమేరకు తెనాలి రెండవ అదనపు మున్సిఫ్ మేజిస్ట్రేట్ కోర్టులో పిటిషన్ దాఖలు చేశారు.

పోలీసులపై ఆరోపణలు అవాస్తవం

రాజమోహన్, సిఐ, చుండూరు

దీనిపై సిఐ రాజమోహన్ వివరణ కోరగా బాలకోటిరెడ్డిపై అతని నాయనమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, ఆ కేసులో మొత్తం ఆరుగురు నిందితులుగా ఉన్నారన్నారు. ఈ కేసులో బాటకోటిరెడ్డితో పాటు మరో నిందితుడిని అరెస్ట్ చేశామని, నెలరోజులు జైల్లో ఉన్నారన్నారు. మిగిలిన వారు యాంటిసిపేటరీ బెయిల్‌పై ఉన్నారన్నారు. పోలీసులు ఉద్దేశపూరకంగా వేధించారనటంలో వాస్తవం లేదని కొట్టిపారేశారు.

స్టాంపులు పోయినవి

గుంటూరు జిల్లా, కాకుమాను మండలం, కాకుమాను గ్రామ నివాసి ఇనగంటి వీరయ్య (లేటు) తండ్రి హనుమయ్య గారికి జిల్లా కేంద్రమైన బాపట్లలో గల ఇంటి దస్తావేజు నెం.1290/1997 స్టాంపులు మరియు ఇనగంటి వీరయ్య (లేటు) భార్య ఇనగంటి కస్తూరి గారికి చెందిన స్థలం ద.నెం.7291 గల స్టాంపులు రేటూరు నుండి కాకుమాను ఆటోలో వస్తుండగా పోయినవి. దొరికిన వారు ఈ క్రింది ఫోన్ నెంబర్లకు తెలుపగలరు.

6301633988, 9908980952

ఎమ్మెల్యే, సిఐ అండతో వేధింపులు

ప్రజాశక్తి - మంగళగిరి

ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి, పట్టణ సీఐ బి.అంకమ్మరావు అండతో మంగళగిరి పట్టణంలో భూ దందాలు, రౌడీయిజం చేసే వారు చెలరేగిపోతున్నారని తాడిపోయిన మహేష్ ఆరోపించారు. తనను, తన కుంటుంబాన్ని వేధిస్తున్నారని తెలిపారు. నాలుగు సంవత్సరాల క్రితం మంగళగిరి ద్వారకా నగర్‌లో వైసీపీ నాయకులు తోటా శ్రీనివాసరావు ఆయన అనుచరులతో తాడిపోయిన ఉమా యాదవ్‌ను దారుణంగా హత్య చేశారని, హత్య కేసులో నిందితులుగా ఉన్న తోట శ్రీనివాసరావు అనుచరులు ఎమ్మెల్యే ఆర్కే, పట్టణ సీఐ అంకమ్మరావు అండదండలతో తమ కుటుంబ సభ్యులను నిత్యం కేసులు పెట్టి వేధిస్తున్నారని అన్నారు. మంగళవారం ద్వారకా నగర్ లోని తమ కుటుంబ సభ్యులపై దాడులు చేశారని, దీంతో మంగళగిరి పట్టణ పోలీస్ స్టేషన్ ఎదురుగా ఉన్న గౌతమ బుద్ధ రోడ్డుపై మహేష్ కుటుంబ సభ్యులు ఆందోళన చేశారు. తమ కుటుంబ సభ్యులను మంగళగిరి వదిలి వెళ్ళిపోవాలని పోలీసులు వేధిస్తున్నారని మహేష్ ఆరోపించారు. సంబంధిత పోలీసు ఉన్నతాధికారులు కలగజేసుకొని తమను కాపాడాలని మహేష్ కోరారు.

వేజెండ్ల, నారాకోడూరు జడ్‌పి హైస్కూళ్లకు ఉత్తమ క్రీడా పురస్కారం

ప్రజాశక్తి - చేబ్రోలు

గత విద్యా సంవత్సరంలో నిర్వహించిన క్రీడా పోటీల్లో అత్యధిక పాయింట్లుసాధించి వేజెండ్ల, నారాకోడూరు జడ్‌పిహెచ్ హైస్కూళ్లకు ఉత్తమ క్రీడా పురస్కారం లభించింది. ఉమ్మడి గుంటూరు జిల్లా తెనాలి డివిజన్ చేబ్రోలు మండలం జిల్లా స్థాయి ఉత్తమ క్రీడా పురస్కారాన్ని అందుకున్న నారా కోడూరు, వేజెండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఎం ఏడుకొండలు, టి విజయశ్రీ మరియు వ్యాయామ ఉపాధ్యాయులు ఎం.ఏడుకొండలు, టి.విజయశ్రీ మాట్లాడుతూ జిల్లాస్థాయి క్రీడల పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల విద్యార్థులు క్రీడా ప్రతిభను కనబరిచారని, గత విద్యా సంవత్సరములో స్కూల్ ఫెడరేషన్ గేమ్స్ లో వివిధ ఆటల పోటీలలో పాఠశాల తరుపున విద్యార్థులు సాధించిన విజయాలకు సంబంధించిన పాయింట్స్ మరియు వ్యాయామ ఉపాధ్యాయుల కృషి ఆధారంగా ఈ క్రీడా పురస్కారాలను జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ఇవ్వడం జరిగిందన్నారు. సందర్భంగా జిల్లా విద్యా శాఖ అధికారి పి శైలజ, ఉప విద్యా శాఖ అధికారి వెంకటేశ్వరావు నారాకోడూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు వేజండ్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులను,వ్యాయామ ఉపాధ్యాయులను జాతీయ క్రీడా పురస్కారన్ని మరియు ప్రశంసా పత్రము ఇచ్చి సన్మానించారని తెలిపారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు మరియు వ్యాయామ ఉపాధ్యాయులు టి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



ప్రభుత్వ కళాశాలలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు

క్రికెట్ నెట్, శిలాఫలకం ప్రారంభించిన సుబ్రహ్మణ్యం

ప్రజాశక్తి - చేబ్రోలు

చేబ్రోలు శ్రీ సూర్యదేవర నరసయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం మరియు మాతృభాష దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థుల క్రికెట్ ప్రాక్టీస్ క్రికెట్ నెట్ ప్రారంభోత్సవం మంగళవారం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గట్టుపల్లి సుబ్రహ్మణ్యం హాజరై రిబ్బన్ కట్ చేసి క్రికెట్ ప్రాక్టీస్ కొరకు ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్ ను మరియు నెట్ ఏర్పాటుకు విరాళాలు ఇచ్చిన దాతల పేర్లను ముద్రించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా హెచ్ఎం. ఆర్. చలపతిరావు మాట్లాడుతూ దాతల సహకారంతో ఏర్పాటు చేసిన క్రికెట్ నెట్‌ను సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయుల ప్రసంగం కొనసాగుతుండగానే గట్టుపల్లి సుబ్రహ్మణ్యం కళాశాల అభివృద్ధికి మరో లక్ష నగదు ఇవ్వనున్నట్లు ప్రకటించారు. కళాశాలలో ఇటీవల జరిగిన కోకో, క్రికెట్ తదితర క్రీడలలో గెలుపొందిన విద్యార్థిని, విద్యార్థుల క్రీడాకారులకు వేదికపై గట్టుపల్లి బహుమతులు అంద జేశారు. అనంతరం కళాశాలలో ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులకు సామూహిక భోజనాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భౌతిక శాస్త్ర ఉపాధ్యాయుడు ఎం. ప్రకాష్ బాబు, రాధాకృష్ణ, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.





అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే లాడ్జీలపై కఠిన చర్యలు

సిఐ షేక్ అన్వర్ బాషా

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

లాడ్జిల్లో వ్యభిచారం, మద్యపానం, పేకాటవంటి అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించిన వాళ్లకు చట్టపరమైన కఠిన చర్యలు తప్పవని కొత్తపేట సిఐ షేక్ అన్వర్ భాష అన్నారు. గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని లాడ్జి యజమానులతో మంగళవారం కొత్తపేట పోలీస్ స్టేషన్లోలో సమావేశం నిర్వహించారు. లాడ్జి కి వచ్చేవారి వివరాలను నమోదు చేసి ఆధార్ కార్డు జిరాక్స్ ను కచ్చితంగా తీసుకోవాలని లాడ్జ్ మేనేజర్లకు సూచించారు. మైనర్లకు, విద్యార్థులకు సరియైన కారణం లేకుండా రూములను అద్దెకు ఇవ్వరాదని, ప్రతి లాడ్జిలో తప్పనిసరిగా సిసి కెమెరాలు ఏర్పాటు చెయ్యాలన్నారు. ఈనెల 28న రాజాగారి తోటలోని అను లాడ్జి నిర్వాహకుడైన గాజులపల్లి వెంకటరెడ్డి రూమ్ బాయ్స్ లను లాడ్జి లో వ్యభిచారం నిర్వహించినందుకు అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచగా కోర్టు వారికి14 రోజుల జ్యూడిషల్ రిమాండ్ విధించిందని పేర్కొన్నారు.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, C/o yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur (D), A.P-522201 Ph : 0863-2958557, 92810 29467

ఈ ప్రకటనలోని వారి తాలూకా ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి పై సొసైటీ నందు తనఖా పెట్టి, సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జిమెంట్ ద్వారా బ్యాంకుకు తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.నెం.	పేరు	స్థిరాస్తి వివరములు
	Mr Somasi Venkata Satya Sai babu S/o :- Somasi Papaiah App : 88721 Mobile No. 9700684868 Mr.Somasi Venkata Manikantha Gopi Mohan Sarma S/o:-Mr Somasi Venkata Satya Sai babu, App : 88574 Mobile No. 9966663279	a)An extent of 181.50 Sq. Yards of House site along with RCC roofed Building there in D.No:244, 245/1, 247/2, 254/2, Assessment No.518, Situated at Doorno.4-462, Karlapalem Village, Yatravaripalem Panchayat, Narasaraopet revenue division, Erst While Guntur Dist, Present Bapatla Dist, AP-522111 b)An extent of 212.60 Sq. Yards of House site there in D.No:244, 245/1, 247/2, 254/2, Assessment No.518, Situated at Doorno.4-462, Karlapalem Village, Yatravaripalem Panchayat, Narasaraopet revenue division, Erst While Guntur Dist, Present Bapatla Dist, AP-522111 Value : Rs. 41.65 lacs

Guntur
Dt. 29/08/2023

Sd/- DVS PAVAN KUMAR
Branch Manager

IN THE COURT OF THE HON'BLE II ADDL.SENIOR CIVIL JUDGE: GUNTUR

I.A No:314/2023 , I.A.No:315/2023 & I.A.No:316/2023 in O.S .No: 408/2014

Between:
Tiyyagura Sambi Reddy ....Petitioner/Plaintiff
And
Shaik Saidabi (ex-parte) and Others ....Respondents/Defendants

To.
R-2: Ammisetti Bala Saraswathi, W/o.Siva Prasad, R/o.4 th lane Durga Nagar, North of Chegu Krishna Murthy Company, Chilakaluripet Road, Guntur City, Guntur Dist.

పై నెంబరు దావాలోని ఐ.ఎ.నెం: 314/2023, ఐ.ఎ.నెం: 315/2023 & 316/2023 ల లో R-2/D-2 అయిన మీకు నోటీసు నిమిత్తము శ్రీకోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా తెలియజేయమని ఆర్డరు వేస్తూ ది:04-09-2023కి వాయిదా వేసినారు.కావున ఆ రోజున ఉ.గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గాని,మీ తరపు వకీలు గారి ద్వారాగాని హాజరై మీకు గల ఆక్షేపణ లు తెలుపుకొనగలరు. లేనిచో మీ పరోక్షమున విచారించి తీర్మానించబడును.

వాయిదా తేది:04-09-2023

కె.సైదా రెడ్డి,
కె.రమాదేవి,
పిటీషనరు/ వాది తరపు న్యాయవాదులు,
ఫ్లాటు నెం:401, కాంచన టవర్స్,
పట్టాభిపురం, గుంటూరు.

నోటీసు ప్రకటన

మహారాజ శ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో

ఐ.ఎ నెం. 306/22 ఇన్ ఓ.యస్. నెం. 143/2022

బిట్‌విన్ :
లావు సింధు ...వాది
ఎదరి
గ్రంధిశీల లక్ష్మినారాయణ, తండ్రి ఆంజనేయులు, ప్రో॥ ప్రసన్నాంజనేయ ఎలక్ట్రానిక్స్ అండ్ ఎలక్ట్రికల్స్, ముళ్ళమూరు బస్టాండ్, మార్కాపురం రోడ్డు, వినుకొండ టౌన్, పోస్టు, పల్నాడు జిల్లా, ఆంధ్రప్రదేశ్ ...ప్రతివాది

పై నెంబరు దావాలో వాది మీ నుండి పరిహారం పొందు నిమిత్తం, సదరు దావా నందు దావా విషయాలు మీకు తెలియజేయటానికి అనేకసార్లు మీకు శ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు సమన్సు కోర్టు ద్వారాను, పోస్టల్ సర్వీసు ద్వారాను మీకు పంపినటప్పటికి నీవు బుద్ధిపూర్వకంగా తీసుకోకుండా ఏదో ఒక కారణంతో రిటన్ చేయించుచూ కాలయాపన చేయించుచున్నావు. ఇటువంటి సందర్భంలో శ్రీ కోర్టు వారి యొక్క ఆర్డర్ మేరకు సదరు దావా విషయాలను నీకు తెలియజేయటానికి ఈ పేపరు నందు నోటీసును ప్రకటించటమైనది. సదరు దావా యొక్క వాయిదా ది.01-09-2023న కలదు. ఆ రోజున నీవు గానీ, నీ తరపున వకీల్ ద్వారా గానీ, పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10:30 ని॥లకు హాజరు అయి నీ యొక్క ఆక్షేపణలు తెలియజేయవలసినది లేనియెడల నీ పరోక్షమందు సదరు దావాను పరిష్కరించుదురని ఇందుమూలముగా ఈ పేపరు ప్రకటన నోటీసు ద్వారా నీకు తెలియజేయటమైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వులతో)

వాయిదా తేది: 01.09.2023

కావూరి గోపినాథ్,
భావన రామమోహన్‌రావు,
వాది తరపు న్యాయవాదులు,
వినుకొండ,
సెల్ నెం. 9440016125, 9441114779

బహిరంగ వేలం ప్రకటన

మహారాజ శ్రీ వినుకొండ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో

ఇ.పి.నెం. 51/2018
ఓ.యస్.నెం. 26/2014

ముంద్రు హనుమంతరావు, తండ్రి పిచ్చయ్య, వయస్సు 50 సం॥లు, హిందువు, వసాయం, మతుకుమల్లి గ్రామం, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా. ....డి.హెచ్.ఆర్/ వాది
ఎదరి
1.నాగుబడి లక్ష్మి కుమారి భర్త, లేటు వెంకట్రామయ్య, వయస్సు 54 సం॥లు, గృహిణి, వ్యవసాయం, మతుకుమల్లి గ్రామం, శావల్యాపురం మండలం, పల్నాడు జిల్లా.
2.ముప్పరాజు ఆదిలక్ష్మి, భర్త పవన్, తండ్రి లేటు వెంకట్రామయ్య, గృహిణి, పొట్టూరు గ్రామం, వల్లపాడు పోస్టు, గుంటూరు, గుంటూరు జిల్లా. ....జె.డి.ఆర్‌లు/ ప్రతివాదులు

పై వెంబరు అమలు పిటిషన్ నందు ఇందలి డి.హెచ్.ఆర్ వారు శ్రీ కోర్టు వారు ఇచ్చినటువంటి డిక్రీ ప్రకారం రావలసినటువంటి సొమ్ము బాకీ వసూలు నిమిత్తం ఇందలి అమలు పిటిషన్‌లోని జె.డి.ఆర్స్‌కు చెందినటువంటి ఈ క్రింది షెడ్యూలు ఆస్థిని జప్తు చేసియున్నారు. ఆ విధంగా జప్తు చేయబడినటువంటి ఈ క్రింది షెడ్యూలు ఆస్థిని శ్రీ కోర్టు వారి ఆర్డర్ మేరకు సదరు డిక్రీ బాకీ వసూలు నిమిత్తం ది.11-0-.2023 న బహిరంగంగా పై తెలిపిన కోర్టు నందు ఉదయం 10:30 ని॥లకు వేలం నిర్వహించెదరు. సదరు వేలం పాటలో పాల్గొనదలచినవారు ఎవరైననూ పాల్గొన వచ్చును వేలం పాట యొక్క షరతులను ముందుగా పై తెలిపిన కోర్టు నందు అమీనా గారిని కలిసి తెలుసుకొనవలసినది.

షెడ్యూలు

పల్నాడు జిల్లా, నరసరావుపేట ఆర్.డి., వినుకొండ యస్.ఆర్.డి, శావల్యాపురం మండలం లోని మతుకుమల్లి గ్రామంలో గల శానంపూడి రెవిన్యూ గ్రామ డి.నెం డి.నెం. 457లోని, డోర్ నెం. 5-205రు గల, అసెస్మెంట్ 432రు గల య.0-05ట్లలోని ఆర్.సి.సి బిల్డింగు అటాచ్ విత్ ఐరన్ షీట్స్ షెడ్డుకు హద్దులు:
తూర్పు : పాపసాని సుబ్బారావు ఇల్లు
దక్షిణం : చింతల వెంకట్రావు ఇల్లు
పడమర : బజారు
ఉత్తరం : గన్నవరపు విశాలమ్మ ఇల్లు
అమీనా వాల్యు రూ.
మార్కెట్ వాల్యు రూ. 1,30,000/-
వేలం వేయు తేది : 11.09.2023

ఇట్లు
యం.యన్.ప్రసాద్,
యన్.శేఖర్ బాబు,
డి.హెచ్.ఆర్ తరపు న్యాయవాదులు,
వినుకొండ,
సెల్‌నెం.9440249130.


సమావేశంలో రవిబాబు, ఇతర నాయకులు

సిపిఎం ఆందోళనల్లో కలిసి రండి

ప్రజాశక్తి - అచ్చంపేట

ప్రజల బతుకును భారం చేసిన ధరలను తగ్గించాలని దేశవ్యాప్తంగా సిపిఎం చేపట్టిన ఆందోళనల్లో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొనాలని ఆ పార్టీ పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.రవిబాబు కోరారు. మండల కేంద్రమైన అచ్చంపేటలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల ప్రజలకు ఆర్థిక ఇక్కట్లు పెరిగాయని, కుటుంబాలు గడవడం కష్టమవుతోందని అన్నారు. ఈ నేపథ్యంలో సిపిఎం ఆందోళనకు పూనుకుంటున్నట్లు చెప్పారు. సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి ఆర్.వెంకటేశ్వర్లు, షేక్ హస్సాన్, జి.రవికుమార్, ఎం.హనుమంతరావు, వి.ఫ్రాన్సిస్ పాల్గొన్నారు.



ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి అంబటి రాంబాబు

4న తహశీల్దార్ కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - సత్తెనపల్లి రూరల్

సత్తెనపల్లిలో నూతనంగా నిర్మిస్తున్న తహశీల్దార్ కార్యాలయ భవనాన్ని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి అంబటి రాంబాబు 4వ తేదీన ప్రారంభించనున్నారు. ఈ మేరకు నిర్మాణాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. రూ.1.2 కోట్లతో నిర్మించిన తహశీల్దార్, నైపుణ్యాభివృద్ధి భవనాన్ని మంత్రి ప్రాంరభించనున్నారు. తహశీల్దార్ ప్రహరీ కోసమూ రూ.17.5 లక్షలు మంజూరు చేయగా పనులు త్వరలో ప్రారంభం కానున్నాయి. పరిశీలనలో తహశీల్దార్ సురేష్‌నాయక్, కమిషర్ కె.షమ్మి, వైసిపి నాయకులు చల్లంచర్ల సాంబశివరావు, ఆర్.పురుషోత్తమరావు, సహారా మౌలాలి, పి.సూరిబాబు, అచ్యుత శివప్రసాద్ పాల్గొన్నారు.

ఇసుక అక్రమ తవ్వకాలు ఆపాలని వినతులు

ప్రజాశక్తి - అమరావతి

మండల పరిధిలోని ఇసుక రీచ్‌లలో జరుగుతున్న అక్రమ తవ్వకాలకు అడ్డుకట్ట వేయాలని టిడిపి శ్రేణులు కోరారు. ఈ మేరకు అమరావతి పోలీస్‌స్టేషన్, తహశీల్దార్ కార్యాలయంలో మంగళవారం వినతిపత్రాలిచ్చారు. కార్యక్రమంలో నాయకులు బి.వెంకటేశ్వరరావు, కె.వసంతరావు, ఎం.విష్ణు, షేక్ అల్లాబక్షు పాల్గొన్నారు.


తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న నాయకులు

జనం భాష కోసం కృషి చేసిన గిడుగు

- పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్
- తెలుగులో రాసిన వారికి వెయిటేజీ ఇవ్వాలన్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు
- ఘనంగా తెలుగు భాషా దినోత్సవం


నరసరావుపేటలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, వేదికపై కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

సరళ గ్రాంధిక భాషాభివృద్ధికి ఉద్యమించడంతోపాటు వ్యవహారిక భాషకోసం అవిరళ కృషి చేసిన గొప్పవ్యక్తి గిడుగు వెంకట రామమూర్తి అని పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అన్నారు. జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని ప్రకాష్ నగర్ భువనచంద్ర టౌన్‌హాలులో గిడుగు వెంకట రామమూర్తి 160వ జయంతి సందర్భంగా తెలుగు భాషా దినోత్సవాలను జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రతినెలా 3వ శనివారం 'నెలనెలా వెన్నెల' కార్యక్రమం నిర్వహించి తెలుగు భాషా నేపథ్యం, భూమిక తెలుసుకొనేలా ఒక్కో వారం ఒక్కోకవిపై కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో 1905లో బ్రిటిష్ కాలంలో విద్యాశాఖాదికారిగా ఉన్న జె.డి.యేట్స్, జి.వి ద్వయం తెలుగు వ్యహారిక భాషాభివృద్ధికి బీజం వేశారన్నారు. రాజుల కాలంలో రాజులను ఆకట్టుకునేందుకు సంస్కృత బాషను ఉపయోగించారని, అనంతరం సరళ గ్రాంధిక భాష కోసం గిడుగు రామమూర్తి కృషి చేశారని వివరించారు. విద్యార్థులు తెలుగు భాషపై పట్టు సాధించాలని, అందుకు పత్రికల్లో, ప్రత్యేక సంచికల్లో వచ్చే పత్రికా పదకోశం/పదవినోదం వంటి వాటిని పూరించాలని సూచించారు. పుస్తక పఠనమూ భాషాభివృద్ధికి దోహదం చేస్తుందన్నారు. ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ శాతవాహనుల కాలం నుండి తెలుగు భాష ప్రాచుర్యంలో ఉందన్నారు. తెలుగు బాషకు ప్రాధాన్యం ఇవ్వాలని, తెలుగు భాషలో పోటీ పరీక్షల్లో పాల్గొన్న వారికి వెయిటేజ్ ఇవ్వాల్సిన అవసరం ఉందని అన్నారు. శాలివాహన కార్పోరేషన్ చైర్మన్ పురుషోత్తం మాట్లాడుతూ ప్రతి జీవికీ మరణం ఉన్నా భాషకు మాత్రం ఉండదని అన్నారు.

అనంతరం ఈ నెల 24న విద్యార్థులకు, ప్రభుత్వ అధికారులకు నిర్వహించిన క్విజ్ పోటీల్లో విజేతలకు జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలు ప్రదానం చేశారు. తొలుత శంకరభారతిపురం విద్యార్థినులు ప్రార్థనా గీతంతో నృత్యం చేయగా కార్యక్రమంలో తెలుగు అధ్యాపకులు వెలగపూడి సుధారాణి, సత్యనారాయణ, యోహాన్ రాజు, శ్రీనివాస్, రావిపాటి మాబుల్, వారున్య, బాలరాజు, వెంకటరెడ్డి ఉపన్యాసాలు, పద్య, గద్యాలు ఆలరించాయి. తెలుగు భాషకు సంబంధిన ఛాయా చిత్ర ప్రదర్శనను కలెక్టర్ ప్రారంభించగా అతిథులు, ఆహుతులు సందర్శించారు. జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలేసి నివాలులర్పించారు. వివిధ క్రీడా పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో జిల్లా విద్యా శాఖాధికారి కె.శామ్యూల్, సాంఘిక సంక్షేమ శాఖాధికారి ఓబుల నాయుడు, వివిధ శాఖల అధికారులు బిజె బెన్ని, వెంకటేశ్వరరావు, దుర్గాభాయ్, సుధారాణి, సునీల పాల్గొన్నారు.


మాచర్లలో


పెదకూరపాడు మండలంలో విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక శాఖా గ్రంథాలయంలో రోటరీ క్లబ్ ఆఫ్ పండరీపురం ఆధ్వర్యంలో తెలుగు భాషా, జాతీయ క్రీడల దినోత్సవాలు నిర్వహించారు. క్లబ్ మాజీ అద్యక్షులు అలంగార్ మోహన్ అధ్యక్షత వహించిన కార్యక్రమంలో రోటిరియన్ సింగారెడ్డి భాస్కరరెడ్డి ముఖ్య అతిథిగా మాట్లాడారు. 'తెలుగు భాషను రక్షించటానికి నేనేం చేస్తానంటే?' అంశంపై విద్యార్థులకు పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. తొలుత గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి, గుర్రం జాషువా విగ్రహానికి పూలమాలలేశారు. క్లబ్ సభ్యులు కె.ఎస్.ఆర్. ప్రసాద్‌రాజు, ఎ.దాసు, డి.పుల్లయ్య, బాల సాహితీవేత్త డి.బుజ్జిబాబు, గ్రంథాలయా ఇన్‌ఛార్జి అధికారి నాగుల్ మీరావలి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - కారంపూడి

స్థానిక మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల (మెయిన్)లో కార్యక్రమానికి ఎంఇఒ రవికుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. పలు పోటీల్లో విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. సాహితీ వేత్త మాన్‌సింగ్ నాయక్‌ను సత్కరించారు. హెచ్‌ఎం కె.పుల్లమ్మ, ఆనందలహరి నిర్వహకులు శ్రీనివాసరావు, షేక్ మహమ్మద్ రఫీ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ బి.బాలునాయక్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

స్థానిక ఎస్‌కెబి ఆర్ డిగ్రీ కాలేజీలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలేశారు. ప్రిన్సిపాల్ డాక్టర్ లక్ష్మీకుమారి, కృష్ణవేణి కళాశాల లెక్చరర్ కె.ఆదినారాయణ, డాక్టర్ బి.జగన్నాథచార్యులు, గౌరీ మాట్లాడారు.

ప్రజాశక్తి పెదకూరపాడు

మండంలోని పలు పాఠశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి, ధ్యాన్‌చంద్ చిత్రపటాలకు పూలమాలలేసి నివాళు లర్పించారు. విద్యార్థులు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. పెదకూరపాడు జెడ్‌పి పాఠశాల హెచ్‌ఎం కె.వెంకటరమణ, తాళ్లూరు, గారపాడు పాఠశాలల హెచ్‌ఎంలు శ్రీనివాసరెడ్డి, శివనాగేశ్వరావు మాట్లాడారు. వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు.


చిలకలూరిపేట


కారంపూడి

ఉద్యమానికి మద్దతు కోసం వినతులు

ప్రజాశక్తి - సత్తెనపల్లి


వైసిపి నాయకులకు వినతిపత్రం ఇస్తున్న భవన నిర్మాణ కార్మికులు

భవన నిర్మాణ కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని, పెండింగ్‌లో ఉన్న కార్మికుల క్లెయిముల బకాయిలను వెంటనే విడుదల చేయాలని, సంక్షేమ బోర్డును పునరుద్ధరించాలని పల్నాడు భవన ఇతర నిర్మాణ కార్మిక సంఘం (సిఐటియు) డిమాండ్ చేసింది. ఈ మేరకు కార్మికులు తాము చేసే పోరాటానికి అన్ని రాజకీయ పార్టీలు మద్దతివ్వాలని కోరుతూ బుధవారం స్థానిక వైసిపి నాయకులు, కౌన్సిలర్లను కలిసి వినతి పత్రాలిచ్చారు. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా అధ్యక్షులు ఎ.ప్రసాద్‌రావు మాట్లాడుతూ ఒకటో తేదీన మంత్రి అంబటి రాంబాబు వద్దకు సామూహిక రాయబారం నిర్వహించనున్నామని, కార్మికులంతా పాల్గొనాలని కోరారు. కార్మికులకు అందే 12 రకాల సంక్షేమ పథకాలను వైసిపి ప్రభుత్వం నిలిపేసిందని, పల్నాడు జిల్లాలో 2381 క్లెయిములకు గాను రూ. రూ. ఏడు కోట్ల 55 లక్షల 29 వేలు సంక్షేమ బోర్డు నుండి కార్మికులకు రావాల్సి ఉందని చెప్పారు. ఈ సమస్యలపై పోరాటంలో అందరూ కలిసి రావాలన్నారు. వినతిపత్రాలను వైసిపి ట్రేడ్ యూనియన్ పట్టణ కన్వీనర్ వి.నరసింహారావు, మున్సిపల్ వైస్ చైర్మన్ కోటేశ్వరరావు నాయక్, పల్నాడు జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షులు అచ్యుత శివప్రసాద్, షేక్ మహమ్మద్ గని, ఎస్.వెంకటేశ్వరరావుకు ఇచ్చారు. యూనియన్ నాయకులు కె.ఆంజనేయులు, పి.శ్రీనులు పాల్గొన్నారు.

కలెక్టర్, జెసికి కల్నల్ సత్కారం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని జిల్లా క్రీడా ప్రాంగణంలో ఈ నెల 20 నుండి వారంపాటు నిర్వహించిన ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని విజయవంతమైనందుకు కల్నల్ పునీత్ సంతోషం వెలిబుచ్చారు. ఈ మేరకు మంగళవారం స్థానిక కలెక్టరేట్‌లోని ఎస్.ఆర్.శంకరన్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జెసి ఎ.శ్యాంప్రసాద్, ర్యాలీలో విధులు నిర్వహించిన అధికారులను కలిసి కృతజ్ఞతలు తెలిపారు. కలెక్టర్, జెసిని సత్కరించారు.


కలెక్టర్, జెసికి మెమెంటో అందజేస్తున్న కల్నల్ పునీత్

ధరల భారాలపై ప్రజలు తిరగబడాలి

సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు

ఉండవల్లిలో సిపిఎం ప్రచార భేరీ ప్రారంభం

ప్రజాశక్తి-తాడేపల్లి


కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం తలపెట్టిన సమరభేరి ప్రచార కార్యక్రమాన్ని రాజధాని ముఖద్వారమైన ఉండవల్లి సెంటర్లో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు సోమవారం రాత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోజురోజుకూ పెరుగుతున్న ధరల భారాలపై ప్రజలు తిరగబడాలన్నారు. పాలకులను ప్రశ్నించారు.. సంస్కరణల పేరుతో ప్రజలు మోయలేని విధంగా విద్యుత్ భారాలు మోపుతున్నారన్నారు. మోడీ గద్దెనెక్కిన తర్వాత పేదలు, మధ్యతరగతి ప్రజానీకం ధరల కోరల్లో చిక్కుకుపోయారన్నారు. రూ.450 ఉన్న గ్యాస్ సిలిండర్ ధర నేడు రూ.1200కు చేరిందన్నారు. పెట్రోల్, డీజిల్ ధరలతోపాటు కూరగాయల ధరలూ పెరిగాయన్నారు. కృత్రిమ కొరతను సృష్టించి ధరలు పెంచుతున్నారని మండిపడ్డారు. ధరలను అదుపు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఘోరంగా విఫలమయ్యాయని ధ్వజమెత్తారు. కార్పొరేట్లకు కొమ్ముకాస్తూ ధరలు తగ్గించేందుకు పాలకులు చర్యలు తీసుకోవడం లేదని విమర్శించారు. మోడీ ప్రభుత్వానికి కార్పొరేట్ల ప్రయోజనాలే తప్ప ప్రజల సమస్యలు కనిపించడంలేదన్నారు. ఖాళీగా ఉన్న పోస్టులను కేంద్ర ప్రభుత్వం భర్తీ చేయకపోవడంతో ఉద్యోగాల కోసం యువత వలస వెళ్లాల్సి వస్తోందన్నారు. మరోపక్క మోడీ లేబర్ కోడ్‌లు తెచ్చి కార్మికుల హక్కులను కాలరాస్తున్నారన్నారు. అధికారంలోకి రాగానే ధరలు తగ్గిస్తామని, విద్యుత్ ఛార్జీలు పెంచబోమని హామీ ఇచ్చిన జగన్ అందుకు భిన్నంగా పాలన సాగిస్తున్నారన్నారు. పెరుగుతున్న విద్యుత్ ఛార్జీలతో ప్రజానీకం బెంబేలెత్తిపోతున్నారని తెలిపారు. సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి ఎం.రవి మాట్లాడుతూ ధరలకు అడ్డు అదుపులేకుండా పోయిందని, పాలకులకు బుద్ధి లేకుండా పోయిందని విమర్శించారు. రోజురోజుకు పెరుగుతున్న ధరలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని చెపాపరు. ఇప్పటికైనా విద్యుత్ ఛార్జీలు తగ్గించకపోతే గత పాలకులకు పట్టిన గతే పడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాజధాని డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.భాగ్యరాజు, వల్లభాపురం వెంకటేశ్వరరావు, నాయకులు ఈమని రామారావు, సిహెచ్ సుందరరావు, గడ్డం కృష్ణ, ఎస్‌కె ఎర్రపీరు, ఎర్రమనేని శ్రీనివాసరావు పాల్గొన్నారు.

సిపిఎం భేరీ జయప్రదం చేయాలని కోరుతూ ఉండవల్లి సిపిఎం కార్యాలయంలో విస్తృత సమావేశం నిర్వహించారు.


గుంటూరులో




దుగ్గిరాలలో


గుంటూరులో


తాడేపల్లిలో


తెనాలిలో

గుంటూరు నగరంలో విస్తృతంగా ప్రచారం

ప్రజాశక్తి-గుంటూరు

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఆగస్టు 30, సెప్టెంబర్ 4 తేదీల్లో జరిగే నిరసన కార్యక్రమాలు విజయవంతం చేయాలని కోరుతూ నగరంలోని పలు కాలనీల్లో సిపియం నాయకులు, కార్యకర్తలు కరపత్రాల ద్వారా ప్రచారం నిర్వహించారు. రామిరెడ్డి తోట, అంబేద్కర్ నగర్, వెంకటాద్రి పేటల్లో నిర్వహించిన కార్యక్రమంలో నగర కార్యదర్శివర్గ సభ్యులు కె.శ్రీనివాసరావు, నెహ్రూ నగర్ ఏరియా శాఖ కార్యదర్శి టి.రాధ, నక్కా మస్తాన్‌రావు, కోలా వాసు, రోజమ్మ పాల్గొన్నారు. అలాగే ఏటి అగ్రహారం, పుచ్చలపల్లి సుందరయ్య నగర్, రాజీవ్ గృహ అపార్ట్‌మెంట్స్‌లో జరిగిన ప్రచార కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండి.అక్బర్, ఆది నికల్సన్, డి.కోటేశ్వరరావు, వెంకట్రావు, అచ్యుత్‌కుమారి, డి.మల్లేశ్వరి తదితరులు పాల్గొన్నారు. గుజ్జనగుండ్ల ప్రాంతంలో జరిగిన ప్రచార కార్యక్రమంలో శాఖ కార్యదర్శి షేక్.ఖాసింవలి, ఎస్‌కె.భాష, డి.కోటేశ్వరరావు, హసీంపీరా, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - దుగ్గిరాల : ఆగస్టు 30వ తేదీ నుండి సెప్టెంబర్ నాలుగో తేదీ వరకు వివిధ రూపాల్లో జరిగే ఆందోళన కార్యక్రమంలో జయప్రదం చేయాలని మంగళవారం చిలువూరు గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి జెట్టి బాలరాజు, ఎం కోటేశ్వరరావు డి నాగేశ్వరరావు కే ప్రభాకర్ రావు జి బాలచంద్రుడు జి నరసింహారావు బి రాజు పాల్గొన్నారు.

నేటి నుండి సమరభేరీ

ప్రజాశక్తి - తెనాలి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం ఆధ్వర్యంలో చేపట్టిన సమరభేరిని జయప్రదం చేయాలని సిపిఎం పట్టణ కార్యదర్శి కె బాబు ప్రసాద్ పిలుపునిచ్చారు. స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో మంగళవారం సమరభేరి పోస్టర్ ఆయన ఆవిష్కరించారు. కార్యక్రమంలో షేక్ హుస్సేన్ వలి, ఎన్ రాజలక్ష్మి, వై ఈశ్వరి, కిరణ్ కుమార్, జి వెంకటసుబ్బయ్య, సిహెచ్ శేషగిరిరావు, శివయ్య, ఆర్ శివకష్ణ, బ్రహ్మారెడ్డి, దుర్గాప్రసాద్, సాయి పాల్గొన్నారు

ప్రజాశక్తి -మంగళగిరి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 30, 31 తేదీలలో మంగళగిరి పట్టణంలో సిపిఎం సమరభేరి ప్రచార కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లుగా సిపిఎం పట్టణ కార్యదర్శి వై కమలాకర్ మంగళవారం ఒక ప్రకటన తెలిపారు. 30వ తేదీ ఉదయం 9 గంటలకు ఒకటో వార్డులోని సిపిఎం కార్యాలయం నుండి ప్రచార కార్యక్రమం ప్రారంభం అవుతుందని సిపిఎం కార్యకర్తలు, సభ్యులు, ప్రజల పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

ప్రజాశక్తి-తాడేపల్లి : తాడేపల్లి పట్టణంలోని నులకపేటలో ఫారెస్టు ప్రాంతంలో నివసించే వారికి ఉన్న చోటనే ఇళ్లకు పట్టాలు ఇవ్వాలని సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మంగళవారం సిపిఎం సమరభేరి ప్రచార కార్యక్రమాన్ని నులకపేట, రామయ్య కాలనీలో నిర్వహించారు. అధిక ధరలు, నిరుద్యోగం, విద్యుత్ ఛార్జీల పెంపుపై సెప్టెంబరు 4 వరకు జరిగే సిపిఎం సమరభేరి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో సిపిఎం నాయకులు వేముల దుర్గారావు, శౌరిబర్తులం, బి.ఏషియా, వెంకన్న పాల్గొన్నారు.

ఫిరంగిపురం : పొనుగుపాడులోసిపిఎం ప్రచార భేరీ జయప్రదం చేయాలని ప్రచార భేరీ పోస్టర్ ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి ఎస్.ఎం. వలి ప్రసంగించారు.



రైతులకు వెంటనే రుణాలివ్వాలి

ప్రజాశక్తి - ఫిరంగిపురం

రైతులకు వెంటనే రుణాలు ఇవ్వాలని గుంటూరు జిల్లా రైతుసంఘం జిల్లా కార్యదర్శి కంచుమాటి అజయ్ కుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ఫిరంగిపురంలో విలేకరులతో మాట్లాడుతూ 'గత రెండేళ్ల నుండి ఫిరంగిపురం సహకార సొసైటీలో రైతులకు ఇవ్వాల్సిన రుణాలకోసం ప్రక్రియ పూర్తిఅయ్యి చెక్కులు కూడా తయారు అయిన తరువాత సొసైటీ అధికారులు రుణాలు ఆపేస్తున్నామని రైతులకు తెలియజేశారన్నారు. పంట పొలాలకు పెట్టుబడులు అవసరమైన సమయంలో రుణాలు ఆపివేస్తే అప్పులు దొరక్క, పెట్టుబడులకు డబ్బులు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైతులకు తక్షణమే రుణాలివ్వాలని రైతులకు తమ సంఘం మద్దతుగా ఉంటుందని అజయ్‌కుమార్ తెలిపారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు షేక్ మస్తాన్ వలి, సొసైటీ డైరెక్టర్ గోరంట్ల రంగయ్య, రైతులు పాల్గొన్నారు.


రైతులతో మాట్లాడుతున్న సాంబిరెడ్డి

రైల్వే గేటు తెరిపించాలి : అఖిలపక్షం

ప్రజాశక్తి - తెనాలి

తెనాలి-రేపల్లె రైలు మార్గంలో జంపని రైలు గేటును తెరిపించాలని కోరుతూ సెప్టెంబర్ 1న నిర్వహించే అఖిలపక్ష రైతు సదస్సును జయప్రదం చేయాలని ఏపీ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివ సాంబి రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సాంబిరెడ్డి మంగళవారం చినరావూరు, జగ్గడి గుంటపాలెం, యడవూరు గ్రామాలలో పర్యటించి రైతులతో మాట్లాడారు. గేటు శాశ్వతంగా మూసివేసిన కారణంగా రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైలు గేటు మూసి ఉన్న కారణంగా రూ.4 కోట్ల నాబార్డ్ నిధులతో రోడ్డు వేసినా ఎనిమిది గ్రామాల రైతులు ఉపయోగించుకునే పరిస్థితి లేదన్నారు. పలుమార్లు రెవెన్యూ, రైల్వే యంత్రాంగానికి వినతి పత్రాలు సమర్పించినా ప్రయోజనం లేదన్నారు. ఈ నేపథ్యంలో అఖిలపక్ష రైతు సదస్సు ఏర్పాటు చేసినట్లు చెప్పారు. రైతులు పాల్గొని సమస్యపై చర్చించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో ముద్దన సాంబశివరావు, తాటి వెంకటేశ్వర్లు, కే వెంకట రమణ, బి సాంబశివరావు, బద్రీనారాయణ, కోటేశ్వరరావు పాల్గొన్నారు.

మోటారు వాహనాలపై అధిక పెనాల్టీల జీవో 21ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - పెదకాకాని

మోటారు వాహనాలపై అధిక పెనాల్టీల జీవో నెంబర్ 21 రద్దు చేయాలని ఆల్ ఇండియా రోడ్‌ట్రాన్స్‌పోర్టు వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు నన్నపనేని శివాజి డిమాండ్ చేశారు. మంగళవారం జీవో రద్దు చేయాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యంలో పెదకాకాని సెంటర్‌లో ఆటో డ్రైవర్లు ధర్నా చేపట్టారు. ధర్నాలో శివాజి మాట్లాడుతు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మోటార్ వాహనాల చట్టం సవరణ చేసి 2019లో జీవో నెంబర్ 21 తీసుకొచ్చారని జీవో నెంబర్ 21 ద్వారా అన్ని రకాల ఫీజులు పెనాల్టీలు విపరీతంగా పెంచారన్నారు. చిన్న చిన్న పొరపాట్లు కూడా భారీ మొత్తంలో పెనాల్టీలు డ్రైవర్లకు జైలు శిక్షలు ఇలాంటి నూతన జీవో తీసుకొచ్చారని ఈ జీవో ప్రకారం బండి పర్మి మెంట్ రెన్యువల్ అయితే రూ.10వేల పెనాల్టీ, డ్రైవింగ్ లైసెన్స్ రెన్యువవల్ అయితే రూ.5వేలు, ఓవర్‌లోడ్‌నకు రూ.40వేలు పెనాల్టీ విధిస్తూ జీవో తెచ్చారన్నారు. ఈ జోవో డ్రైవర్లకు తీవ్ర ఇబ్బందిగా మారిందన్నారు. ఇప్పటికే పెట్రోల్, డీజిల్, స్పేర్‌పార్టులు, ఇన్సూరెన్స్ ప్రీమియం విపరీతంగా పెరిగాయాని తెలిపారు. రూ.200 ఉన్న గ్రీన్ టాక్స్ రూ.20వేలు వసూలు చేస్తున్నారని, రోడ్డు టాక్స్ 30శాతం పెంచారని, ఈ చలానా పేరుతో డ్రైవర్లను వేధిస్తున్నారని తెలిపారు. జీవో రద్దు చేసే వరకు రాష్ట్ర వ్యాపింగా ఆందోళన చేపడతామన్నారు. గుంటూరు జిల్లా ఆటో డ్రైవర్స్ యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మస్తాన్ వలీ మాట్లాడుతూ రాష్ట్రంలో 12 లక్షల మంది ఆటో డ్రైవర్లు ఉంటే రెండు లక్షల 60 వేలమందికి మాత్రమే వాహన మిత్ర పథకం ఇస్తూ డ్రైవర్లు అందరికి వాహన మిత్ర పథకం ఇస్తున్నానని రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున ప్రచారం చేసుకుంటుందని విమర్శించారు. ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత డ్రైవర్లు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పట్టణాల్లో ఆటోలు పార్కింగ్ స్థలాలు కేటాయించాలని, డ్రైవింగ్ లైసెన్సు ఉన్న ప్రతి డ్రైవర్‌కు వాహన మిత్ర పథకం అమలు చేయాలని అన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ నగర కార్యదర్శి జి శంకర్, ప్రసన్న సిహెచ్ రామకృష్ణ , జి శ్రీనివాసరావు, షేక్ బాషా తదితరులు పాల్గొన్నారు.





విద్యుత్ అమరవీరులకు నివాళి

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి పట్టణంలోని సుందరయ్య నగర్‌లో విద్యుత్ అమరవీరుల సంస్మరణ సభ సిపిఎం నాయకులు పి.గిరిజ అధ్యక్షత సోమవారం రాత్రి జరిగింది. ముందుగా అమరవీరులకు పూలదండలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నేడు రాష్ట్రంలో కరెంటు బిల్లు కట్టలేని పరిస్థితి వచ్చిందన్నారు. విద్యుత్ భారాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలన్నారు. మోడీ గద్దె నెక్కిన నాటి నుంచి అన్ని ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అతి తక్కువ ధరలకు దోచిపెడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడిందన్నారు. ఉద్యోగాలు భర్తీ చేయలేదని, ప్రాజెక్టుల నిర్మాణాలు లేక నిరుద్యోగులు ఇతర రాష్ట్రాలకు వలస పోతున్నారన్నారు. అమరుల స్ఫూర్తితో మరో విద్యుత్ ఉద్యమానికి సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టె కరుణాకరరావు, నాయకులు ఉష, కొట్టె ప్రభాకరరావు, రామచంద్రరావు, భుజంగరావు, రామారావు, విజయలక్ష్మి, బాష, కొండబాబు, బేబీ, వెంకటేశ్వరరావు, మాధురి, లక్ష్మి, దాసు, రాజ్యలక్ష్మి పాల్గొన్నారు.



సమరభేరి పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-ముప్పాళ్ల : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు, అధిక ధరలు, పన్నులు, విద్యుత్ ఛార్జీలకు వ్యతిరేకంగా సిపిఎం పోరాటాల్లో అందరూ కలిసి రావాలని సిపిఎం నాయకులు జి.రజిని కోరారు. బుధవారం నుండి 4వ తేదీ వరకూ సిపిఎం ఆధ్వర్యంలో జరిగే సమరభేరి వాల్‌పోస్టర్లను మాదలలో మంగళవారం ఆవిష్కరించారు. 1, 2 తేదీల్లో సచివాలయాల వద్ద ధర్నాలు, 4న మండల కార్యాలయాల వద్ద ధర్నాలు చేస్తామని రజిని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు శివపార్వతి, రంగమ్మ, శ్రీలక్ష్మి, పుట్టలమ్మ, జి.బాలకృష్ణ, సుబ్బారావు, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

రేపు పిడుగురాళ్లలో మినీ జాబ్‌మేళా

ప్రజాశక్తి పిడుగురాళ్ల : పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో గురువారం ఆంధ్రప్రదేశ్ నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో మినీజాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు పల్నాడు జిల్లా నైపుణ్య అభివృద్ధి అధికారి సంజీవరావు మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. మేళాకు సుమారు ఐదు కంపెనీలు హాజరవుతాయని, పల్నాడు హాస్పిటల్, పిన్ కేర్ బ్యాంక్, తోషిబా, పల్నాడు ఒయాసిస్ తదితర కంపెనీలు హాజరవుతాయని పేర్కొన్నారు. విద్యార్హత ఆధారంగా రూ.10 వేల నుండి రూ.30 వేల వరకూ జీతం ఉంటుందని, ఎస్ఎస్‌సి, ఇంటర్, ఐటిఐ, డిగ్రీ, బీటెక్, డిప్లమా, ఫార్మసీ, పీజీ చదివి నిరుద్యోగులైన 18-35 ఏళ్ల వారు పాల్గొనొచ్చని తెలిపారు. హాజరయ్యేవారు బయోడేటా లేదా రెస్యూమ్, చదువుకు సంబంధించిన ధ్రువపత్రాలు, పాస్‌పోర్టు సైజు ఫొటో తెచ్చుకోవాలని సూచించారు.



ఆలయానికి న్యూటన్స్ కాలేజీ బహూకరణ

ప్రజాశక్తి - మాచర్ల : మండలంలోని కొత్తపల్లిలో ఉన్న పోలేరమ్మ, చౌడేశ్వరి దేవాలయానికి న్యూటన్స్ ఇంజినీరింగ్ కాలేజీ యాజమాన్యం జూన్నా శ్రీనివాసరెడ్డి, పద్మావతి దంపతులు వెండి కిరీటం, వడ్రాణాన్ని బహూకరించారు. కార్యక్రమంలో సర్పంచ్ ఒ.జయరామిరెడ్డి, నాయకులు ఎ.పున్నారెడ్డి, జి.బాల్రెడ్డి, పి.కోటిరెడ్డి పాల్గొన్నారు.

రేపు టిడిపి భారీ ర్యాలీ : అరవిందబాబు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర 200 రోజులు పూర్తి కానున్న సందర్భంగా గురువారం సాయంత్రం 4 గంటలకు స్థానిక గుంటూరు రోడ్డులోని టిడిపి కార్యాలయం నుండి పల్నాడు రోడ్డులోని ఎన్టీఆర్ విగ్రహం వరకు భారీ పాదయాత్ర చేపట్టనున్నట్లు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు తెలిపారు. దీనిపై ముఖ్య నాయకులతో ఆయన మంగళవారం సమావేశమయ్యారు.

పలువురికి సిఎం సహాయనిధి చెక్కులు

ప్రజాశక్తి - పెదకూరపాడు : పలువురికి సిఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే నంబూరు శంకరరావు మంగళవారం అందించారు. అమరావతి మండలం లింగాపురానికి చెందిన అమరనేని శ్రీనివాసరావుకు రూ.3.70 లక్షలు, ధరణికోటకు చెందిన వట్టికుంట సీతారామయ్యకు రూ.60 వేలు, కర్లపూడికి చెందిన పోసాని కుమారస్వామికి రూ.3.70 లక్షలు, క్రోసూరు మండలం పీసపాడుకు చెందిన పోట్లపల్లి అప్పిరెడ్డికి రూ.1.70 లక్షలు, పెదకూరపాడు మండలం 75 తాళ్లూరుకు చెందిన ములకా లక్ష్మారెడ్డికి రూ.1.80 లక్షలు, కంభంపాడుకు చెందిన బొంతా స్వాతికి రూ.85 వేల చెక్కులను ఎమ్మెల్యే అందించారు.

విశ్వకర్మ యోజనకు అర్హులను గుర్తించండి

- అధికారులకు పల్నాడు కలెక్టర్ ఆదేశం
- పథకం అమలుకు కమిటీ ఏర్పాటు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా



అధికారులతో సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శివశంకర్

సంప్రదాయ హస్త కళా నైపుణ్యాల అభ్యున్నతి, చేతి వృత్తుల వారిని ఆదుకునేందుకు ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకాన్ని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తోందని, ఈ పథకాన్ని జిల్లాలోని చేతివృత్తుల వారు సద్వినియోగం చేసుకునేలా చూడాలని అధికారులను పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ ఆదేశించారు. ఈ పథకంపై వివిధ శాఖల అధికారులతో కలెక్టరేట్‌లో కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం సమావేశం జరిగింది. ఈ సందర్భంగా పథకం అమలుకు కలెక్టర్ చైర్మన్‌గా కమిటీని నియమించారు. కన్వీనర్‌గా జిఎం డిఐసి వ్యవహరిస్తారు. సభ్యులుగా డిఆర్‌డిఎ పీడీ, డిపిఒ, మున్సిపల్ కమిషనర్, ఎల్‌డిఎం, నైపుణ్యాభివృద్ధి సంస్థ అధికారులు ఉంటారు. బీసీ, ఎస్సీ, ఎస్టీ కార్పొరేషన్ల అధికారులు, కార్మిక శాఖ డిప్యూటీ కమిషనర్ ప్రత్యేక ఆహ్వానితులుగా నియమించారు. ఈ పథకం కింద తొలి ఏడాది 18 సంప్రదాయ చేతివృత్తుల వారికి ప్రయోజనం కలుగుతుందని కలెక్టర్ తెలిపారు. శిక్షణ పొందేందుకు దరఖాస్తున్న చేసుకున్న వారికి రోజుకు రూ.500 ఉపకార వేతనంతో శిక్షణిస్తారని, శిక్షణ తరువాత పరికరాల కొనుగోలుకు రూ.15 వేలు ఆర్థిక సహాయం అందిస్తారని తెలిపారు. హస్త కళాకారులు ఈ పథకం కింద రాయితీ వడ్డీరేటుతో మొదటి దఫా రూ.లక్ష రుణం తీసుకోవచ్చని, రెండవ దఫా రూ.2 లక్షలు వరకు రుణం ఇస్తారన్నారని, ఈ పథకం కింద రుణం తీసుకున్న వారికి వడ్డీ రేటు 5 శాతంగా ఉంటుందని వివరించారు. దుర్గిలో శిల్పాలు చెక్కేవారు, తోలుబొమ్మలు చేసేవారు ఈ పథకానికి అర్హులని, వారి నుండి అభ్యర్థులను గుర్తించాలని ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ శాఖ అధికారులను ఆదేశించారు. ఈ పథకం ద్వారా లబ్ధి చేకూర్చేందుకు అవగాహనా సదస్సులు ఏర్పాటు చేయాలని సూచించారు.

నియోజకవర్గంలో 12076 ఓట్ల తొలగింపు

ప్రజాశక్తి - పెదకూరపాడు



ఓటరు సర్వేలో అధికారులు

నియోజకవర్గంలో ఇప్పటివరకు 12076 ఓట్లు తొలగించినట్లు ఓటర్ల నమోదు అధికారి రామచంద్రరావు తెలిపారు. స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో రాజకీయ పార్టీ ప్రతినిధులతో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020 జూన్ 1 నుండి ఇప్పటివరకు ఆ ఓట్లు తొలగింపులు జరిగాయన్నారు. తొలగించిన ప్రతి ఓటుపై మరల బిఎల్వోలు పున:పరిశీలన చేస్తారన్నారు. అవసరమైతే సహాయ ఓటర్ నమోదు అధికారులు, ఓటర్ నమోదు అధికారి కూడా పరిశీలనలో పాల్గొంటారని చెప్పారు. టిడిపి మండల అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ ఉపాధి కోసం వివిధ ప్రాంతాలకు వెళ్లిన టిడిపి సానుభూతిపరులు ఓట్లను లక్ష్యంగా చేసుకొని తొలగించాలంటూ బిఎల్వోలపై వైసిపి నాయకులు ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఇటువంటివి జరగకుండా చూడాలని కోరారు. సమావేశంలో ఐదు మండలాల తహశీల్దార్లు, సిపిఎం నాయకులు హనుమంతరావు, సూరిబాబు, టిడిపి నాయకులు రాంగోపాల్రావు, ఎం.సాగర్, ఏడుకొండలు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా పెదకూరపాడులో తొలగించిన ఓట్ల పరిశీలనలో నియోజకవర్గ ఓటర్ల నమోదు అధికారి రామచంద్రరావు, తహశీల్దార్ క్షమారాణి పాల్గొన్నారు.



కొండూరులో కమ్యూనిటీ హాల్‌కు శంకుస్థాపన

ప్రజాశక్తి - అచ్చంపేట

మాటలు చెప్పి మాయ చేసిన గత ప్రభుత్వానికి, సంక్షేమాన్ని అందించి.. అభివృద్ధి చూపిస్తున్న తమ ప్రభుత్వానికి తేడా తెలుసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే నంబూరు శంకరరావు అన్నారు. మండలంలోని నిండుజర్లలో రూ.15 లక్షల ఎంపీ నిధులతో బీసీ కమ్యూనిటీ హాల్‌కు ఎంపి లావు శ్రీకృష్ణదేవరాయలుతో కలిసి ఎమ్మెల్యే మంగళవారం శంకుస్థాపన చేశారు. గత ఎన్నికల సమయంలో కొండూరు, నిండుజర్ల గ్రామాలు అభివృద్ధికి ఆమడ దూరంలో ఉండేవని, ఇప్పుడు అభివృద్ధి చేశామని వివరించారు. నాలుగున్నరేళ్లలో నిండుజర్లలో రూ.11.50 కోట్ల మేర సంక్షేమ సాయం అందినట్లు ఎంపీ చెప్పారు. కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, అధికారులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

వాలంటీర్లు, ఉద్యోగులు పని చేయడం లేదు



- మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో కౌన్సిలర్ల ఆగ్రహం
- విద్యుత్ సమస్యలపై తానే ధర్నా చేస్తానన్న చైర్మన్

ప్రజాశక్తి - వినుకొండ

సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు ప్రజలకు సేవలు అందించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, పనిచేయని వారికి మెమోలు ఇవ్వాలని వార్డు కౌన్సిలర్లు కోరారు. మునిసిపల్ సాధారణ సమావేశం చైర్మన్ డాక్టర్ దస్తగిరి అధ్యక్షతన మంగళవారం నిర్వహించగా ఎజెండాలోని 31 అంశాలను ఏకగ్రీవంగా ఆమోదించారు. ఎనిమిదో వార్డు కౌన్సిలర్ బ్రహ్మయ్య, 19వ వార్డు కౌన్సిలర్ భాష, గంటా కాలేషా తదితర కౌన్సిలర్లు మాట్లాడుతూ 12 సచివాలయాల్లో ఉద్యోగులు పనితీరు బాగోలేదని, ప్రజా ప్రతినిధులు చెప్పినా పెడచెవిన పెడుతున్నారని అన్నారు. కమిషనర్ వెంకయ్య మాట్లాడుతూ నెలకోసారి పెన్షన్ ఇవ్వడం మినహా వాలంటీర్లు ఏమీ చేయడం లేదన్నారు. సచివాలయాల నిర్వహణపై నోడల్ ఆఫీసర్లను నియమించామని, ఇక పనిచేయని వారిపై చర్యలు తీసుకుంటామని చెప్పారు. విద్యుత్ శాఖ అధికారులు పనితీరు పట్ల చైర్మన్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం కార్యాలయం వద్ద తానే ఆందోళన చేస్తానని చెప్పారు. తాగునీటి కలుసితముపై చర్యలు తీసుకుంటున్నామని, ఎఐఐసి పథకం ద్వారా చేపడుతున్న పైపులైన్ నిర్మాణం పనులు నిలిచిపోయాయని ఇప్పటివరకు చేపట్టిన పైపులైను అందుబాటులోకి తెస్తామని చెప్పారు. జగనన్న కాలనీల్లో రెండో విడదల ఇళ్ల నిర్మాణానికి అనుమతివ్వాలని 20వ వార్డు కౌన్సిలర్ గౌస్ బాషా కోరగా అనుమతులు రావాల్సి ఉందని కమిషనర్ తెలిపారు.

ఎన్.ఎం.ఎం.ఎస్ పరీక్షలకు దరఖాస్తుల ఆహ్వానం

ప్రజాశక్తి - రెంటచింతల

ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల ప్రతిభను గుర్తించి వారి ఉన్నత విద్యాభ్యాసానికి ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం నేషనల్ మీన్స్ కం మెరిట్ ఉపకార వేతనాన్ని అందిస్తోందని ఎంఇఒ శివనాగేశ్వరరావు తెలిపారు. ఈ పరీక్ష కోసం 15వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు మంగళవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ 8వ తరగతి విద్యార్థులకు ప్రవేశ పరీక్ష నిర్వహించి అర్హులను ఎంపిక చేస్తారని, ఎంపికైన వారికి ఏడాదికి రూ.15 వేల చొప్పున ఇంటర్మీడియట్ పూర్తయ్యే వరకూ స్కాలర్‌షిప్ అందుతుందని తెలిపారు. పరీక్ష డిసెంబర్ 3న రెవెన్యూ డివిజన్ కేంద్రాల్లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు నిర్వహిస్తారని, 7, 8 తరగతి పాఠ్యాంశాల ఆధారంగా ప్రశ్నాపత్రం తెలుగు, ఇంగ్లీషులో ఉంటుందని వివరించారు. 180 మార్కులకు ప్రశ్నలుంటాయని, ఎంపికైన వారికి 9వ తరగతిలో 55 శాతం, పదో తరగతిలో 60 శాతం ఇంటర్లో 55 శాతం మార్కులు సాధిస్తేనే నాలుగేళ్ల ఉపకార వేతనం ఉంటుందని తెలిపారు.



ఘనంగా వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి - మాచర్ల : వైసిపి యువజన విభాగం రాష్ట్ర కార్యదర్శి పిన్నెల్లి వెంకటరామిరెడ్డి పుట్టినరోజు వేడుకలు పట్టణంలో మంగళవారం ఘనంగా జరిగాయి. ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి కేక్ కట్ చేసి సోదరుడికి తినిపించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ తనకు ఇంతటి స్థానాన్ని కల్పించిన నాయకులకు, కార్యకర్తలకు జీవితాంతం రుణపడి ఉంటానని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ మాచర్ల చిన్నఏసోబు, మాజీ చైర్మన్‌లు టి.కిషోర్, బి.రఘురాంరెడ్డి, కె.కోటయ్య ఎంపిపి బి.శ్రీనివాసరావు, మాజీ జెడ్‌పిటిసి గోపిరెడ్డి, వైసిపి శ్రేణులు పాల్గొన్నారు.

వారం రోజుల్లో 50 శాతం ఇళ్లకు స్లాబులు

ప్రజాశక్తి - అమరావతి

రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలకు అనుగుణంగా జగనన్న కాలనీలల్లో ఇళ్ల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని అధికారులను ఎంపిడిఒ పి.ఉమాదేవి ఆదేశించారు. ఈ మేరకు తన కార్యాలయంలో మంగళవారం సమీక్షించారు. అమరావతి 1, 2 లే అవుట్‌లలో 408 ఇళ్ల నిర్మాణ పనుల పురోగతిపై ఆరా తీశారు. వారం రోజుల్లో 50 శాతం గృహాల నిర్మాణం స్లాబ్ మట్టానికి పూర్తవ్వాలన్నారు. సమావేశంలో అమరావతి సర్పంచ్ పి.రాజేశ్వరి, గృహ నిర్మాణ, సచివాలయ అధికారులు, వాలంటీర్లు పాల్గొన్నారు.

ఎస్సై అభ్యర్థుల దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి - గుంటూరు సిటీ

గుంటూరు రేంజి పరిధిలో ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు స్థానిక పోలీసు పెరేడ్ గ్రౌండ్స్ మైదానంలో నాల్గవ రోజు మంగళవారం దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. గుంటూరు రేంజ్ ఐ.జి పాల్ రాజ్ ఆధ్వర్యంలో ఈపరీక్షలు నిర్వహించారు. హాజరైన అభ్యర్థులకు సర్టిఫికెట్స్ వెరిఫికేషన్ తర్వాత బయోమెట్రిక్, ఎత్తు, చాతి కొలతలను నమోదు చేశారు. 1600 మీటర్లు, 100 మీటర్లు పరుగు పందెం, దేహదారుఢ్య సామర్థ్య పరీక్షలను నిర్వహించారు. జిల్లా ఎస్పి ఆరిఫ్ హఫీజ్, మంగళగిరి బెటాలియన్ కమాండెంట్ సుబ్బారెడ్డి పాల్గొన్నారు.





క్రీడాధికారిని సత్కరిస్తున్న వివిఐటి బృందం

వివిఐటిలో జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి- తెనాలి : వాసిరెడ్డి వెంకటాద్రి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాల నంబూరులో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. జిల్లా క్రీడాభివృద్ధి అధికారి జి వెంకటేశ్వరరావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ హాకీ క్రీడాకారుడు ధ్యాన్ చంద్ జన్మదినోత్సవాన్ని క్రీడా దినోత్సవం గా జరుపుకుం టున్నట్లు చెప్పారు. భారతదేశానికి మూడు ఒలంపిక్ పథకాలను సంపాదించిన ఘనుడు ధ్యాన్ చంద్ అని కొనియాడారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలన్నారు. ప్రిన్సిపల్ డాక్టర్ వై మల్లికార్జున రెడ్డి మాట్లాడుతూ క్రీడల్లో రాష్ట్ర, జాతీయస్థాయిలో ప్రతిభ చూపిన విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కళాశాల తరపున జిల్లా క్రీడా అధికారిని మెమెంటోతో సత్కరించారు. కార్యక్రమంలో అడ్మిన్ డీన్ డాక్టర్ స్వామి, అకడమిక్ డీన్ డాక్టర్ కే గిరిబాబు, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ అరుణ్ కుమార్, డాక్టర్ ఎం గిరిధర్, ఎన్సిసి అధికారులు డాక్టర్ ఆళ్ల శ్రీవాణి, బిబన్ భాషా, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న అల్లాడి దేవకుమార్

ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-గుంటూరు : దళిత బహుజన రిసోర్స్ సెంటర్ ఆధ్వర్యంలో 'యువత ఉద్యోగ, ఉపాధి అవకాశాలు-సవాళ్లు' అనే అంశంపై రాష్ట్ర స్థాయి సదస్సు మంగళవారం స్థానిక బ్రాడీపేటలోని గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రంలో నిర్వహించారు. డిబిఆర్‌సి రాష్ట్ర కార్యదర్శి అల్లాడి దేవకుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ జీవనోపాదుల్లో సంభవిస్తున్న మార్పులకు అనుగుణంగా గ్రామీణ ప్రాంత యువకులు అభివృద్ధి చెందాలని, ప్రభుత్వ రంగంలో 2 శాతం మందికే ఉపాధి అవకాశాలు లభిస్తున్న తరుణంలో ప్రైవేటు రంగంలో అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధి కల్పనాధికారి కె.రమాదేవి, జిల్లా అదనపు నైపుణ్యాభివృద్ధి అధికారి విసిహెచ్.ప్రసన్నకుమార్, హిందూ కాలేజి అధ్యాపకులు డాక్టర్ చుక్క సునీల్‌కుమార్, వ్యాపార వేత్త రాజేష్ పిళ్లా ప్రసంగించారు. సదస్సు సమన్వయకర్త వి.భగవాన్‌దాస్, డిబిఆర్‌సి ప్రతినిధులు జె.నాగలక్ష్మి, కస్తూరి, శశిధర్, ధనరాజ్ పాల్గొన్నారు.

గుంటూరు పశ్చిమలో నీటి సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి-గుంటూరు

తాగునీటి పైపులైన్ల లీకుల మరమ్మతు పనుల వల్ల గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో గురువారం సాయంత్రం నుండి శనివారం ఉదయం వరకు త్రాగునీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఒక ప్రకటనలో తెలిపారు. తాగునీటి సరఫరాపై ప్రజల నుండి అందిన ఫిర్యాదుల మేరకు లీకులకు మరమ్మతులు చేసి మెరుగైన సరఫరా అందించే చర్యల్లో భాగంగా నెహ్రూనగర్ నుండి లక్ష్మీపురం సరఫరా జరిగే 800 డయా పైప్‌లైన్‌కు సంజీవయ్య నగర్ రైల్వే గేటు వద్ద ఏర్పడిన లీకు మరమత్తులను గురువారం చేపడుతున్నట్లు తెలిపారు. గురువారం ఉదయం నీటి సరఫరా జరుగుతుందని చెప్పారు. మరమ్మతుల అనంతరం శనివారం సాయంత్రం నుండి సరఫరా యధావిధిగా జరుగుతుందన్నారు. కావున పశ్చిమ నియోజకవర్గంలోని లక్ష్మీపురం, స్తంభాలగరువు, గుజ్జనగుండ్ల, ఏ.టి అగ్రహారం, ఎయంసి, హౌసింగ్ బోర్డు, కోర్టు కాంపౌండ్, కెవిపి కాలని, వికాస్ నగర్, శ్యామల నగర్, హనుమయ్య నగర్ తదితర ప్రాంతాల్లోని ప్రజలు తగిన ముందస్తు ఏర్పాట్లు చేసుకోవాలని, ఎక్కడైనా త్రాగునీరు అవసరమైతే 0863-2345103, 104 నంబర్లకు ఫోన్ చేయాని సూచించారు.

గిడుగు రామ్మూర్తికి కలెక్టర్ నివాళి



రామ్మూర్తి పంతులు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న కలెక్టర్ తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : తన ఉద్యమం ద్వారా తెలుగు భాషను సామాన్యుల దగ్గరకు చేర్చి, వ్యవహారిక భాషను మాధ్యమంగా తీర్చిదిద్దిన గొప్ప సంఘ సంస్కర్త గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు అని జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్ రెడ్డి అన్నారు. గిడుగు వెంకట రామ్మూర్తి పంతులు 160వ జయంతిని పురస్క రించుకుని కలెక్టరేట్‌లో రామ్మూర్తి పంతులు చిత్రపటానికి కలెక్టర్ పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈ సంద ర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ తెలుగు భాష సరళమైనదని, తెలుగు భాష గొప్పతనం, తెలుగు సాహిత్యం ఫరిడవిల్లే విధంగా జిల్లాలో ఆగష్టు 23 నుండి 29 వరకు తెలుగు భాషా వికాస వారోత్సవాలను ఘనంగా నిర్వహించినట్లు చెపారు. గిడుగు రామ్మూర్తి భాషాభిమానాన్ని అందరూ కలసికట్టుగా ముందుకు తీసుకెళ్ళేందుకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో డీఆర్‌ఓ కే. చంద్రశేఖరరావు, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

పరిశీలన తర్వాతే ఓట్లు తొలగించాలి : కమిషనర్

ప్రజాశక్తి-గుంటూరు



ప్రజలతో మాట్లాడుతున్న కమిషనర్

ఫారం-7, వ్యక్తిగత ఆధారాలను పర్యవేక్షణ అధికారులు స్వయంగా పరిశీలించిన తర్వాతే ఓటు తొలగింపు చేపట్టాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి ఆదేశించారు. ఎన్నికల విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మంగళవారం కమిషనర్ పొన్నూరు రోడ్డు, అలీ నగర్, సంగడిగుంట తదితర ప్రాంతాల్లో జరిగిన డోర్ టు డోర్ ఓటర్ సర్వేని అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, సూపర్వైజరీ అధికారులతో కలిసి ప్రత్యక్షంగా పరిశీలించి, స్థానిక ప్రజలతో నేరుగా మాట్లాడారు. కమిషనర్ మాట్లాడుతూ రాష్ట్ర ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు నగరంలో ఇంటింటి ఓటర్ సర్వే పూర్తి అయిందన్నారు. బిఎల్‌ఓలు క్షేత్రస్థాయిలో పరిశీలించాలన్నారు. తొలగించిన ఓట్లకు ఫారం-7 తీసుకోవాలని, చనిపోయిన వారికి సంబంధించి డెత్ సర్టిఫికెట్లు తీసుకోవాలన్నారు.

అన్ని భవనాలకూ పన్ను విధించాలి..: నగరంలో ఎక్కడా అన్ అసెస్మెంట్, అండర్ అసెస్మెంట్‌లు ఉండకూడదని, వార్డు సచివాలయం వారీగా అడ్మిన్ కార్యదర్శి, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్లు పూర్తి భాధ్యత వహించాలని నగర కమిషనర్ కీర్తి చేకూరి స్పష్టం చేశారు. మంగళవారం కమిషనర్ చాంబర్‌లో అదనపు కమిషనర్, డిప్యూటీ కమిషనర్లు, రెవెన్యూ అధికారులతో ప్రత్యేక సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయాల వారిగా అడ్మిన్ కార్యదర్శులు తమ పరిధిలో ఏఒక్క నిర్మాణంకు పన్ను లేకున్నా, ఉండాల్సిన దానికన్నా తక్కువ ఉన్నా, పరిశీలించి ఆర్.ఐ. ద్వారా నివేదిక ఇవ్వాలన్నారు. నూతన అపార్ట్మెంట్‌లకు ఆక్యుపెన్సీ సర్టిఫికెట్ జారీ చేసిన నెల రోజుల్లో ఆస్తి పన్ను విధించాలన్నారు. గత ఏడాదితో పోలిస్తే ఆశీల వసూళ్లు తక్కువగా జరగటం గమనించి రెవెన్యూ అధికారులపై అసహనం వ్యక్తం చేశారు. ఆసీలు టెండర్ పొంది, బకాయిలు చెల్లించని వారి నుండి వసూళ్లకు కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. షాప్స్ రెన్యువల్, వాటర్ ట్యాప్ కనెక్షన్లపై సమీక్షించారు. సమావేశంలో అదనపు కమిషనర్ పెద్దిరోజా, డిప్యూటీ కమిషనర్లు బి.శ్రీనివాసరావు, టి.వెంకట కష్ణయ్య, సిహెచ్.శ్రీనివాస్, డి.రవీంధ్ర, ఆర్.ఓ.లు బాలాజీ బాష, రవికుమార్, సాంబశివరావు, రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

యానిమేటర్ల సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి - పెదకాకాని : ఫామింగ్, నాన్ ఫామింగ్ యునిట్స్ టార్గెట్స్ పెట్టీ వేధింపులకు గురి చేయటం సరికాదని యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు డి లక్ష్మీనారాయణ అధికారులను డిమాండ్ చేశారు. ప్రతి యానిమేటర్ ఐదు నుంచి పది గేదెలను, 40 నుంచి 50 కోళ్లు అమ్మాలని, కారంమిల్లు, పిండిమర, ఫోటో స్టార్ట్ మిషన్ వంటి వస్తువులు అమ్మాలనీ వేధించడం ఎంతవరకు సబబు అని ప్రశ్నించారు. సొంత ఇల్లు లేక, అద్దెకు ఉండే పొదుపు సంఘాల సభ్యులు గ్రామా లలో కోళ్లను, గేదెలను ఎక్కడ పెంచాలని ప్రశ్నించారు. పైగా ఇచ్చే గొర్రెలు, కోళ్లు, గేదెలు ఉండి భీమవరం నుండి తెప్పించాలని నిబంధన పెట్టడం వల్ల ధర ఎక్కువ తోపాటు, ఇక్కడ వాతావరణానికి అలవాటు కాక పశువులు కోళ్ళు మరణిస్తున్నాయని లబ్ధిదారులు చెబుతున్నప్పటికీ, అవి ఏమీ పట్టించుకోకుండా అక్కడే ఎక్కువ ధరకు కొనాల్సి రావటం వల్ల అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి అని అన్నారు. యానిమేటర్లకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా 26వేలు ఇవ్వాలని, రాజకీయ జోక్యాన్ని నివారించాలని డిమాండ్ చేశారు. యూనియన్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ ఉద్యోగులకు పదవీ విరమణ వయసు 62 సంవత్సరాలకు పెంచి యానిమేటర్ల కు మాత్రం మూడు సంవత్సరాల కాలపరిమితి, 45 సంవత్సరాల వయోపరిమితి నిబంధనను పెట్టడం విడ్డూరంగా ఉందని అన్నారు. సిఐటియు మండల కార్యదర్శి యం. శివాజీ మాట్లాడుతూ యానిమేటర్లకు ఉద్యోగ భద్రత కల్పించాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. సమావేశం అనంతరం మండల నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. నూతన కమిటీ అధ్యక్ష కార్యదర్శులుగా పద్మ, విజయలక్ష్మి, కోశాధికారిగా శివకోటేశ్వరి, ఉపాధ్యక్షులుగా సరస్వతి, కే అరుణ, సహాయ కార్యదర్శులుగా నాగలక్ష్మి అరుణ , గౌరవ అధ్యక్షులుగా యన్. శివాజీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.



నేడు, రేపు దస్తావేజు లేఖర్ల పెన్‌డౌన్

ప్రజాశక్తి - మంగళగిరి : రాష్ట్ర ప్రభుత్వం తీసుకువచ్చిన కార్డు 2.0తో దస్తావేజు లేఖర్లకు అన్యాయం జరుగుతుందని దీనికి నిరసనగా బుధ, గురువారాల్లో మంగళగిరిలో దస్తావేజులేఖర్లు పెన్డౌన్ కార్యక్రమ నిర్వహిస్తున్నట్లుగా దస్తావేజులు లేఖరుల సంఘం నాయకులు కే జయరాజ్, కే కిషోర్ తెలిపారు. రాష్ట్ర వ్యాప్త ఆందోళనలో భాగంగా మంగళగిరిలో నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.



క్రీడాకారులను ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - మంగళగిరి

పాలకవర్గాలు క్రీడాకారులను ప్రోత్సహించే విధంగా చర్యలు తీసుకోవాలని బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారేపల్లి మహేష్ అన్నారు. మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవం సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం, విజయ హెల్త్ కేర్, నెహ్రూ యువ కేంద్రం, ప్రపంచ మానవ హక్కుల సమితి ఆధ్వర్యంలో సి కె జూనియర్ కళాశాలలో విద్యార్థులకు పలు రకాల క్రీడా పోటీలను నిర్వహించారు. అనంతరం గెలుపొందిన క్రీడాకారులకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ సిఐ బి అంకమ్మరావు, విజయ హెల్త్ కేర్ ప్రతినిధి కే స్వాతి, బీసీ సంక్షేమ సంఘం నాయకులు టి కిరణ్, వి శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



అబ్దుల్ కుటుంబానికి నరేంద్ర పరామర్శ

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

పొన్నూరు పట్టణంలో రహీం వాచ్ కో యజమాని అబ్దుల్ హక్ కొద్దీ రోజుల క్రితం కన్నుమూశారు. మంగళవారం పొన్నూరు పట్టణంలోని అబ్దుత్ ఇంటివద్దకు సంగం డైరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్ర కుమార్ వెళ్లి పరామర్శించారు. ఆయనతో నియెజికవర్గ మైనార్టీ సెల్ అధ్యక్షులు పఠాన్ ఫైరాజ్ ఖాన్ , పొన్నూరు పట్టణ పార్టీ అధ్యక్షులు పఠాన్ అహ్మద్ ఖాన్, షేక్ బాజి సాహెబ్ ఉన్నారు.



ఆర్కే సహకారంతో టిఫిన్ బండ్లు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి : పట్నంలో చిరు వ్యాపారాలు చేసుకోవడానికి కే నాగేశ్వరావు, షేక్ షబీర, షేక్ కర్రీ మున్నీసా, జి శివ నాగేశ్వ రాలకు ఎమ్మెల్యే ఆర్కే సహకారంతో మంగళవారం వైసీపీ నాయకులు వైసిపి కార్యాలయం వద్ద టిఫిన్ బండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు మునగాల మల్లేశ్వ రరావు, ఎండి ఫిరోజ్, ఎస్ సునీత, ఏ రాజేష్ పాల్గొన్నారు.

10 మందికి తోపుడు బండ్లు అందజేత

ప్రజాశక్తి - గుంటూరు సిటీ : చిరువ్యాపారులకు అండగా ఉండాలనే ఆలోచనతో మొహమ్మద్ నసీర్ 10తోపుడు బళ్ళు గుంటూరు జిల్లా టిడిపి కార్యాలయం శాసన మండలి సభ్యులు, సీనియర్ నాయకులు పర్చూరి అశోక్ బాబు చేతుల మీదుగా చిరు వ్యాపారులకు అందించారు. ఈ సందర్భంగా అశోక్ బాబు మాట్లాడుతూ చిరువ్యాపారులకు జీవనోపాధి కల్పించే విధంగా చంద్రబాబు ఆలోచనలకు తగట్టుగా పేద వాడికి ధనికుడి గ మార్చేవిదంగా వారి కాళ్ళ మీద వాళ్ళు నిలబడేలా తోపుడు బండ్లు తూర్పు ఇంచార్జి నసీర్ అందించటం గొప్ప విషయమన్నారు. నసీర్ మాట్లాడుతూ గుంటూరు తూర్పులో కష్టపడి రోడ్ల మీద తోపుడు బండ్లు అద్దెకు తెచ్చికొని జీవనం సాగించే వారికీ లోకేష్ స్ఫూర్తితో అందజేశామన్నారు. కార్యక్రమంలో రాష్ట్రా పార్టీ కార్యదర్శి దాసరి రాజా మాస్టర్, నగర పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, కార్పొరేటర్ ఎల్లావుల అశోక్, ముప్పావరపు భారతి, షేక్. ఉస్మాన్, జమీర్ పాల్గొన్నారు.

చలపతి విద్యార్థినికి గోల్డ్ మెడల్

ప్రజాశక్తి-గుంటూరు



నాగార్జునా యూనివర్సిటీలో మంగళవారం జరిగిన స్నాతకోత్సవ వేడుకల్లో బి.ఫార్మసీలో అత్యధిక మార్కులు సాధించిన చలపతి ఫార్మసీ కళాశాల విద్యార్థి యం.మౌనిక ఆలపాటి జయశ్రీ మెమోరియల్ గోల్డ్ మెడల్‌ను రాష్ట్ర గవర్నర్ యస్ అబ్దుల్ నజీర్, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి బొత్స సత్యనారాయణ, ఏఎన్‌యు వీసీ పి.రాజశేఖర్ అందచేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు మాట్లాడుతూ గత ఆరు సంవత్సరాల నుండి వరుసగా తమ కళాశాల ఈ అవార్డును సొంతం చేసుకుంటుందని తెలిపారు. నిష్ణాతులైన అధ్యాపకులు అత్యాధునికమైన పరిశోధనశాలలు, అధునాతన గ్రంథాలయం, సువిశాలమైన కళాశాల ప్రాగణంలో విద్యార్థులకు చదువుపై ఆశక్తి పెంచే విధంగా కళాశాల ఎర్పాటు చేయబడిందని, తద్వారా కళాశాలకు ఇటువంటి ఎన్నో అవార్డులు సాధించిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థికి, ప్రిన్సిపాల్‌కు, అధ్యాపకులకు, చలపతి విద్యాసంస్థల అధినేత వై.వి.ఆంజనేయులు అభినందనలు తెలిపారు.

అభ్యుదయ విద్యార్థినికి బంగారు పతకాలు

ప్రజాశక్తి-గుంటూరు



ఆచార్య నాగార్జునా యూనివర్సిటీలో జరిగిన స్నాతకోత్సవంలో అభ్యుదయ మహిళా కాలేజి విద్యార్థిని బి.భారతి బంగారు పతకాలు సాధించినట్లు కళాశాల డైరెక్టర్ బిఎస్ఆర్‌కె.ప్రసాద్, ప్రిన్సిపాల్ రోహిణిదేవి తెలిపారు. భారతి గతంలో అభ్యుదయలో చదివి రాష్ట్ర స్థాయి అవార్డులను సాధించినట్లు వారు తెలియజేశారు. ఈ సందర్భంగా భారతికి మెమోంటో అందచేసి అభినందించారు.

ఉత్తమ ప్రిన్సిపల్‌గా సిస్టర్ కులంద్రై ట్రిజా

ప్రజాశక్తి-గుంటూరు



ఆంధ్రప్రదేశ్ ఎస్‌పిఎల్‌టిఒ ప్రకటించిన 2023 ప్రతిభా పురస్కారాలకు స్థానిక అమరావతి రోడ్డులోని సెయింట్ ఆన్స్ బాలికల జూనియర్ కాలేజీ ప్రిన్సిపాల్ రెవ.సిస్టర్ కులంద్రై ట్రిజా ఉత్తమ ప్రిన్సిపాల్‌గా ఎంపికయ్యారు. రాష్ట్రంలోని 26 జిల్లాల నుండి దరఖాస్తులు రాగా కులంద్రై ట్రిజా ఎంపికవడంపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. ఆమెకు కాలేజీ అధ్యాపకులు, సిబ్బంది ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సిస్టర్ కులంద్రై ట్రిజా మాట్లాడుతూ ఎపిఎస్‌పిఎల్‌టిఒ తనకు అవార్డు ఇవ్వడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు.

ఆర్‌విఆర్ జెసిలో జాతీయ క్రీడా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు



క్రీడల్లో గెలుపొందిన అధ్యాపకులకు బహుమతులు అందచేస్తున్న ప్రిన్సిపల్

అంతర్జాతీయ స్థాయిలో భారత దేశ క్రీడారంగ కీర్తిని చాటిన హాకీ మాంత్రికుడు ధాన్యచంద్ అని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకొని అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందికి, విద్యార్థులకు వివిధ క్రీడాపోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశారు. ధ్యాన్‌చంద్‌ను క్రీడాకారులు స్ఫూర్తిగా తీసుకోవాలని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ పేర్కొన్నారు. కార్యక్రమంలో ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మలినేనిలో ...

ప్రజాశక్తి-గుంటూరు



ఫిట్ ఇండియా ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

మలినేని పెరుమాళ్ళు ఇంజినీరింగ్ కాలేజిలో మంగళవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో చెస్, లెమన్ అండ్ స్పూన్ వాక్, వాలీబాల్, టగ్ ఆఫ్ వార్ వంటి క్రీడలు నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాలేజి చైర్మన్ డాక్టర్ మలినేని పెరుమాళ్ళు, డైరెక్టర్ డాక్టర్ డి.శ్రీనివాసకుమార్, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎస్.కె.జిలానీ, పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఫిట్ ఇండియా ప్రతిజ్ఞను క్రీడాకారులతో చేయించారు.

సెయింట్ ఆన్స్‌లో ..

ప్రజాశక్తి-గుంటూరు :స్థానిక గోరంట్లలోని సెయింట్ ఆన్స్ మహిళా కళాశాలలో జాతీయ క్రీడా దినోత్సవం , ధ్యాన్ చంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్, కరస్పాండెంట్ రెవరెండ్ డాక్టర్ సిస్టర్ ఫాతిమారాణి.పి అధ్యక్షత వహించారు. హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్చంద్ గొప్ప తనాన్ని ప్రిన్సిపాల్ విద్యార్థులకు వివరించారు. ధ్యాన్ చంద్ తన క్రీడా ప్రతిభతో దేశ కీర్తి ప్రతిష్టలను ప్రపంచ స్థాయిలో ఇనుమడింప చేశారని, విద్యార్థులు ధ్యాన్‌చంద్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. కళాశాల ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్ జి.బాలచోరెడ్డి, అధ్యాపకులు ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.


ధ్యాన్‌చంద్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఫాతిమారాణి, ప్రిన్సిపాల్ తదితరులు

మాతృభాషను మరవకూడదు

ఆధునిక వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామ్మూర్తి పంతులు గిడుగు రామ్మూర్తి పంతులు జయంతిని పురస్కరించుకొని నగరం లోని పలు విద్యాసంస్థల్లో తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ ఆధునిక సమాజంలో ఉపాధి కోసం పరభాషలను నేర్చుకుంటున్నప్పటికీ మాతృభాషను ఎప్పటికీ మరవకూడదని, దానికి కాపాడుకో వాలని పిలుపునిచ్చారు.

ప్రజాశక్తి-గుంటూరు

నగరంలో ఘనంగా తెలుగు భాషా దినోత్సవం

జైన్ హైస్కూల్లో..

స్థానిక సంగడిగుంటలోని జైన్ హైస్కూల్లో తెలుగు భాషా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆధునిక వ్యవహారిక భాష పితామహుడు గిడుగు వెంకటరామమూర్తి చిత్రపటానికి స్కూల్ డైరెక్టర్ మున్ను , ప్రిన్సిపల్ పి కనకదుర్గ పూలమాలలు వేసి, నివాళు లర్పించారు. ఈ సందర్భంగా తెలుగు భాషలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి, ప్రశంసా పత్రాలు, బహుమతులు అందచేశారు.

నవీన స్కూల్లో..

స్థానిక అమరావతి రోడ్డు నందు గల నవీన స్కూలులో తెలుగు భాషా వారోత్సవాలు నిర్వహించారు. తెలుగు భాష గొప్పతనాన్ని తెలిపే నాటికలు, పాటలు పద్యాలను విద్యార్థులు ఆలపించారు. పాఠశాల చైర్మన్ వై.చిన్నపరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ప్రజ్ఞా పాఠశాలలో..

తెలుగు భాష దినోత్సవం సందర్భంగా నగరంపాలెంలోని ప్రజ్ఞ పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో వ్యవహారిక భాష పితామహుడు గిడుగు రామమూర్తి చిత్రపటానికి పాఠశాల సెక్రెటరీ నాయుడు చక్రనాగ్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, చిత్రలేఖనం, వక్తత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో విద్యావేత్త ఎం.బ్రహ్మనాయుడు, ప్రిన్సిపాల్ నాయుడు కోటేశ్వరరావు ప్రసంగించారు.

టిజెపిఎస్ కాలేజిలో..

స్థానిక టిజెపియస్ కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో గిడుగు రామమూర్తి జయంతిని నిర్వహించారు. విశ్రాంత అచార్యులు జి.వైదేహి ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. అనంతరం వివిధ అంశాలలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ అండ్ కరెస్పాండంట్ కె.వి. బ్రహ్మం, ప్రిన్సిపాల్ ఎబిపి మనోహర్, తెలుగు విభాగం శాఖధిపతి డాక్టర్ జె. వి. సుధీర్ కుమార్, కె.శ్రావణి, జయ శైలజ, డాక్టర్. పి. దేవేంద్రగుప్తా తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ మహిళా కళాశాలలో ..

ప్రభుత్వ మహిళా కళాశాల తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం సందర్భంగా గిడుగు రామమూర్తి 160వ జయంతిని ఘనంగా జరిపారు. కార్యమ్రంలో తానా ప్రపంచ సాహిత్యవేదిక ఆధ్యక్షులు డాక్టర్ టి.ప్రసాద్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా వ్యాసరచన, కథా రచన, వక్తృత్వ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.శైలజ, కవి అబ్దుల్ రజా హుస్సేన్, తెలుగు విభాగాధిపతి డాక్టర్ వాసిరెడ్డి భవాని అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కెఎల్‌పి స్కూల్లో..

స్థానిక జెకెసి కాలేజి రోడ్డులోని కెఎల్‌పి స్కూల్లో మంగళవారం తెలుగు భాష దినోత్సవం, ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. తొలుత పాఠశాల సెక్రెటకరీ అండ్ కరస్పాండెంట్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ వై.రధినిచౌదరి క్రీడాపతాకాన్ని ఎగురవేశారు. విద్యార్థులు క్రీడాజ్యోతి వెలిగించి ప్రతిజ్ఞ చేశారు.

సుమేధ హైస్కూల్లో..

స్థానిక ఎన్‌జిజిఒ కాలనీలోని సుమేధ హైస్కూల్లో వ్యవహారిక భాష ఉద్యమకర్త గిడుగు రామ్మూర్తి, హాకీ క్రీడామాత్రికుడు ధ్యాన్‌చంద్ జయంతి వేడుకలు నిర్వహించారు. స్కూల్ డైరెక్టర్ మున్నంగి చంద్రశేఖర్‌రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథిగా లీడ్ ప్రోగ్రామ్ ఏపీ సీనియర్ అకడమిక్ అడ్వైజర్ బి.వి.సుధాకర్ పాల్గొన్నారు.

బాలకుటీర్‌లో ..

స్థానిక వెంకటేశ్వరా బాలకుటీర్, చౌడ వరంలోని చేతన స్కూల్లో తెలుగు భాషా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో ముఖ్య అతిథిగా డాక్టర్ ఎన్.మంగాదేవి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగిస్తూ ప్రపంచీకరణ నేపథ్యంలో తెలుగు భాషను కాపాడుకోవాల్సిన అవసరం ఆందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పోటీలు నిర్వహించి, బహు మతులు అందచేశారు. కార్యక్రమంలో చేతన కార్యనిర్వాహకురాలు మరుద్వతి, సిఎఒ దుర్గారఘురామ్, ప్రిన్సిపాల్ మల్లిఖార్జునరావు, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ గ్రంధాలయంలో..

స్థానిక ప్రభుత్వ ప్రాంతీయ గ్రంథాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో గిడుగు రామమూర్తి పంతులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రంథాలయ అధికారి నిమ్మగడ్డ వెంకటేశ్వరరావు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. కార్యక్రమంలో సంస్థ డైరెక్టర్ గడ్డం పాల్ విజయ్‌కుమార్, కె.భవానీ, యం.శ్రీనివాసరావు, పి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బిహెచ్ కాలేజిలో..

స్థానిక బ్రాడీపేటలోని బిహెచ్ కాలేజిలో తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు డాక్టర్ విజయభాస్కర్, సెక్రెటరీ శ్రీధర్, ప్రిన్సిపాల్ డాక్టర్ కౌశల్య పాల్గొన్నారు. ముఖ్య అతిథి డాక్టర్ మైలవరపు లలితకుమారి విద్యార్థుల్ని ఉద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అనేక పోటీలు నిర్వహించి, బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో క్రీడల ఇన్‌ఛార్జి లక్ష్మీదీప్తి, ఎన్ఎస్ఎస్ అధికారి మాధవపెద్ది గిరిజ, వైస్ ప్రిన్సిపాల్ రాధ పాల్గొన్నారు.


బాలకుటీర్‌లో


బిహెచ్ కాలేజీలో



జైన్ హైస్కూల్‌లో


కెఎల్‌పిలో


నవీన స్కూల్‌లో


ప్రజ్ఞా పాఠశాలలో


టిజెపిఎస్‌లో


సుమేధలో


ఉమెన్స్ కాలేజీలో

చిప్స్‌లో ముగిసిన క్రీడా, సాంస్కృతిక పోటీలు

ప్రజాశక్తి-గుంటూరు

చేబ్రోలు హనుమయ్య ఫార్మసీ కాలేజిలో ఎన్ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా నిర్వహించిన చిప్సోయిరి-2023 మంగళవారం ముగిసింది. మూడు రోజుల్లో బాడ్మింటన్, క్యారమ్స్, నృత్య, గాత్ర, ఏకపాత్రాభినయం, అంత్యాక్షరి పోటీలు నిర్వహించారు. అలాగే చివరి రోజు తెలుగు భాషాభిరుచి, ప్రోత్సాహక కార్యక్రమం నిర్వహించారు. మొదటి రోజు కార్యక్రమాన్ని కిట్స్ చైర్మన్ కోయ సుబ్బారావు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. రెండో రోజు కార్యక్రమాన్ని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి ప్రిన్సిపాల్ డాక్టర్ కె.శ్రీనివాసరావు, ముగింపు కార్యక్రమానికి ఢిల్లీలోని సన్‌ఫార్మా కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ డాక్టర్ వి.రామకృష్ణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. క్రీడా, సాంస్కృతిక కార్యక్రమాల్లో ప్రతిభ చూపి ఓవరాల్ చాంపియన్స్‌గా తెనాలికి చెందిన ఏఎస్ఎన్ ఫార్మసీ విద్యార్థులు, ఓవరాల్ రన్నర్స్‌గా విజ్ఞాన్ ఫార్మసీ విద్యార్థులు సాధించారు. పోటీల్లో గెలుపొందిన వారికి ముఖ్య అతిథి రామకృష్ణ చేతులమీదుగా బహుమతులు అందచేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్.విద్యాధర, ఎన్ఎస్ఎస్, సాంస్కృతిక కార్యక్రమాల అధిపతి డాక్టర్ జె.సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.


విజేతలకు బహుమతి అందచేస్తున్న అతిథులు